THE ANDHRA PATRIKA-MADRAS.

ప్రధాని నెహ్రూను కలుసుకోనున్నట్లు ప్రకాశంపంతులు ప్రకటన
—3 వ పేజీ

ఆంధ్రపత్రిక

"మద్రాసు భవితవ్యాన్ని నిదానంగా చూచుకోవచ్చు"-కూర్మయ్య,బాపయ్యగార్ల విజ్ఞప్తి
—4 వ పేజీ

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 261 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. మంగళవారం 23-12-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

"పంచవర్షప్రణాళికను ఫలప్రదంచేయవలసిన బాధ్యత మనదే"

ఇండ్లు కట్టించడంకంటే ఇతర సౌకర్యాలను సమకూర్చడం అవసరం

ఢిల్లీ సభలో ప్రధాన మంత్రి నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబరు 21. ఇళ్లుకట్టించడంకంటే మంచి నీటినిన్లయి- మురుగు పారుదల, దీపాలు మొదలైన అవసర సౌకర్యాలు కలిగించడం ముఖ్యం, ఇవి వుంటే ఏ కుటీరాలలో వున్నా ఇబ్బంది వుండదు ఇంజనీర్లు మొదలైన గృహ నిర్మాణ నిపుణులు ఈ విషయమై శ్రద్ధవహించాలి అనిప్రధాని మంత్రి జవాహర్లాల్ నెహ్రూ నేడిక్కడి అన్నారు.

సమితి సాంస్కృతిక సంఘమూ, భారతదేశీయ విజ్ఞాన వ్యవస్థాపక సమితి నిర్మాణాల గురించి చర్చించేందుకు ఏర్పాటుచేసిన సభను ప్రారంభిస్తూ ప్రధానమంత్రి ఇంకా ఇల్లా అన్నారు: నిపుణులు ఇంజనీర్లూ గృహ నిర్మాణ సమస్యకు పూరికే పరిష్కార మార్గాలు సూచించి ప్రయోజనంలేదు. పని చేసి చూపించాలి. అంటే సూత్రప్రాయపు పరిష్కారాలతో సంతృప్తి పడక వాటిని ఆచరణలోపెట్టి, ఉపయోగకరమని నిరూపించాలి. కొన్ని కొన్ని పోట్ల పోతపడింతిబ్బు పోపట్టి సౌకర్యాలూ లేకుండా, సిమెంటు స్టీలు క్రీటులతో నిర్మితమైనా ఇళ్ళుకడుతున్నారు. ఇది కుప్పదండుగ. అసలు ప్రజలకు ముఖ్యంగా కావలసిన మంచి నీరు, దీపాలు, మురుగుపారుదల సౌకర్యం లేకుండా ఇవికట్టి ఏం ప్రయోజనం? ఇవి లేకుండా ఆ సౌకర్యాలు మాత్రం ఏర్పాటు చేసినా మంచిదే భారతదేశపు గృహనిర్మాణ సమస్యను గురించి ఆలోచించినప్పుడు తత్పరిష్కారానికి అయే ఖర్చు గురించి ఆలోచించి తీరవలసి వుంటుంది. అయితే మనం డబ్బుకు ప్రాధాన్యమిస్తారు మానవ సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చి, డబ్బుకు రెండోస్థానం ఇవ్వాలి. నేనిల్లాగే ఆలోచించి, ముందు వికృతంగా, ఆరోగ్యానికి ఆటపట్టుగా వున్న ఇళ్ల నన్నిటిని పడగొట్టి ఆరాష్ట్రాదితి ప్రాంతాలలో నే అవసర సౌకర్యాలన్నీ కలగ చేయడమే ఉత్తమ మేమో అనే అభిప్రాయానికి వచ్చాను. గత మూరెండ్లలో మన దేశంలో కట్టిన ఇళ్లు పంకరపు పద్ధతిలో వున్నవి. అవి మన దేశానికే కాదు ఏదేశానికీ తగినట్టివి కావు. ఇళ్ళు, భవనాలు కట్టుకోవటం స్థానిక తీవ్ర పరిస్థితులను బట్టి వుండాలి. గ్రామాలలో ఇళ్లు ఆవాతావరణానికి తగ్గట్టుగానే వుండాలి మంచి ఇళ్ళు కావాలంటే, చక్కని కాకట్టాలి, వీటిని గ్రామస్థులే కట్టుకోవచ్చు. మట్టి ఇళ్లనూ మెరుగైన మార్గంలో కాసుచేయాలి గానీ, హఠాత్తుగానే వికృతమైన భవనాలు నిర్మించరాదు.

ఇండోనీషియా, బర్మా, సిలోన్ ప్రతినిధులూ, భారతశాస్త్రాల ప్రతినిధులూ, బ్రిటన్, హాలండ్, ఇజ్రాయిల్ దేశాల నుంచి వచ్చిన పాంతకేక నిపుణులూ ఈ సభలో పాల్గొంటున్నారు. భారతదేశీయ విజ్ఞాన వ్యవస్థ అధ్యక్షుడు డాక్టర్ ఎస్. ఎల్. హోరా అధ్యక్షతన సమావేశం జరిగింది. ఆయన తమ ఉపన్యాసంలో, ఇళ్ళను కట్టడంలో అనుసరించాలి గా తమకున్న పద్ధతులను ఒక ప్రమాణానికి తెచ్చి, శాస్త్రీయ పద్ధతుల ద్వారా వాటిని పవిత్రతం చేయాలన్నారు. విజ్ఞాన పరిశోధన శాఖ డిప్యూటీమంత్రి కె. డి. మాలవీయ గృహనిర్మాణంలో మన ప్రాచీన పద్ధతులను మెరుగుపర్చి, ఈ సమస్యా పరిష్కారానికి మార్గాలు సూచించవలసిందిగా నిపుణులను కోరారు.

క్యూబా ప్రభుత్వంపై తిరుగుబాటు సన్నాహాలు

హవానా, డిశంబరు 21: క్యూబాలో అధ్యక్షుడు బాస్టిస్టా ప్రభుత్వంమీద తిరుగుబాటు తీసుకువచ్చేనిమిత్తం సైన్యంలో అసంతృప్తిని రెచ్చగొడుతున్న ఒక మాజీ నౌకాబలసేనాని, మరి తొమ్మిదిమంది నౌకోద్యోగులు నేడు అరెస్టుచేయబడ్డారు.

అదీకాక క్యూబాలో విప్లవం తీసుకురావడానికిగాను అమెరికాలోఆయుధాలను వాటిని కొంటున్న విప్లవుల చర్యలనుగూడా ప్రభుత్వం జాగ్రత్తగ పరిశీలిస్తున్నట్లు క్యూబా సమాచార మంత్రి ఎర్నెస్టోడెలాఫ్రే ప్రకటించారు. వీరు ఈ ఆయుధాలు కొనడంకోసం 4 మిలియన్‌ల డాలర్లను పోగుచేసి వున్నట్లుగూడా తమకు తెలుసునన్నారు.

ఆపదలో ఉన్న రచయితకు ఆర్థిక సహాయం

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వంవారి ఉదారత

అలహాబాదు, డిసెంబరు 21: కొద్దిమాసాలుగా జబ్బుతో అవస్థపడుతున్న హిందీ మహారచయిత ద్వివేదీప్రసాద మిశ్రా (విద్యుత్)గారి ఆర్థికావసరాల నిమిత్తం ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వంవారు రూ. 500 మంజూరు చేసినట్లు తెలుస్తున్నది.

పార్లమెంటుకాంగ్రెస్‌సభ్యులకు నెహ్రూ ఉద్బోధ

ప్రజలను ఉత్సాహపరచి కార్యోన్ముఖులను చేయాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 21: "పంచవర్ష ప్రణాళికను ఆచరణలోపెట్టే గురుతర బాధ్యత కాంగ్రెస్ సభ్యులపై బడింది ప్రతిపక్షవర్గ సభ్యుల ప్రతిఘటన మూలముగ ఈ బాధ్యత మరింత గురుతరమవుతున్నది. ఎవ్వరు ప్రతిఘటించినా ఈ పథకమును మీరు సర్వశక్తుల అమలుచేయాల్సి వున్నది" అని ప్రధాని పండిత నెహ్రూ నేడు పార్లమెంటు కాంగ్రెసుసభ్యులను ఉద్బోధించారు.

ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో కట్టకడపటి కాంగ్రెస్ పార్టీ సమావేశమునందు ఉపన్యసిస్తు పండిత నెహ్రూ ఇలాఅన్నారని తెలుస్తున్నది. "కొన్ని ప్రతిపక్షవర్గాల వైఖరి విహాయకారిగా లేదు. వినప్పటికి పంచవర్షప్రణాళికను అమలుచేయడంలో నేను స్వయంగా వారి సహాయానికై ప్రయత్నిస్తాను దేశంలో పరిణామైన వాతావరణాన్ని కల్పిస్తేనేగాని ఈ పథకాన్ని అమలు చేయలేకూడు. కనుక ఈ పథకం పట్ల ప్రజలకు ఉత్సాహం కలిగించాలి. పథకాన్ని తియారుచేయడమే బ్రహ్మాండమైనపని. ఈ పథకం ఊహాగానంపై ఆధారపడి వుండలేదు. మన భౌతిక సంపత్తికి సంబంధించిన లెక్కలపై ఆధారపడి వున్నది: మన దేశంలో, లెక్కలు తియారుచేసేపద్ధతి బాగా అభివృద్ధి అయివుండుకు సంతోషిస్తున్నాను. ఈ కారణంవల్ల తియారైన పథకం అత్యుత్తమమైనదిగా వున్నది ఆపియా లెక్కలసంస్థ త్వరలో స్థాపితమయ్యే అవకాశం వున్నదని ఈ సందర్భమున మీకు తెలుపదగును."

తూర్పు బెంగాలు శరణార్థిసమస్య, జమ్మూలో ప్రజాపరిషత్తు ఆందోళన, గోవధ నిషేధాందోళన, హిందూ ధర్మశాస్త్ర క్రోడీకరణలనిమిత్తమై ప్రధాని ప్రస్తావించారని తెలుస్తున్నది హిందూకోడ్ విషయంలో ప్రస్తుత పార్లమెంటు గత పార్లమెంటు నిర్ణయానికి కట్టుబడి వుండలేదు. గోవధ నిషేధాందోళన కొంతమంది ప్రజల భావాలపై ఆధారపడివున్నది. భారతదేశ వ్యవస్థ రాజకీయాలపై ఆధారపడి వుండవలెనాకే లేక మతంపై ఆధారపడి వుండవలెనా అనేది ప్రస్తుతప్రశ్నమనం తీసుకునే చర్య వీటిలో యేదో ఒకదాన్ని ప్రతిబింబించేదిగా వుండకతప్పదు. కనుక ఈ సమస్యను నిర్మాణాత్మకమైన పద్ధతిలో పరిష్కరించాలి తూ. బెంగాలు శరణార్థిపరిస్థితిని అవకాశంగా తీసుకొని కొన్ని పక్షాలు రాజకీయలాభం పొందుతున్నవి. తూ. బెంగాలు శరణార్థులను గూర్చి మాట్లాడేవారు కలకత్తానుంచి బయటికివెళ్లిన పాపానపోలేదు. శరణార్థులజీవితపరిస్థితులుఎలావున్నాయో, వారి ఉద్ధరణకై యెట్టి ప్రయత్నాలు జరుగుతున్నవో వారు స్వయంగా తెలుసుకోలేదు, జమ్మూ ఆందోళనకు భూమిసమస్య, నిరుద్యోగసమస్యనున్నగు ఆర్థికవిషయాలే కారణము. ప్రజాపరిషత్తు సంక్షోభం తీసుకొనివస్తున్నది. పరిషత్తుకు పంజాబు, ఢిల్లీలలో శాఖలున్నాయి. వారు జమ్మూను తమ కార్యకలాపాలకు కేంద్రంగా చేసుకుంటున్నారు" అని ప్రధాని చెప్పినట్లు తెలుస్తున్నది. ఉపన్యాసాంతమున సభ్యులు హర్షధ్వనాలు చేశారు.

విద్యావిధానంలో వ్యవసాయానికిప్రాధాన్యంఇవ్వాలి

మంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రి ఉద్బోధ

కలకత్తా, డిసెంబరు 21: "అనేక లక్షల ఎకరాలు పాడులోనికి రావలిసి వున్నవి. శక్తిసామర్థ్యములు, తెలివితేటలు కలవారు ఈ భూసారమును పిండివలసివున్నది. భూమిపై ఎంత వత్తిడి వున్నా 'ఖాళీ లేదు' అని నోటీసు బోర్డు కట్టనిది ఒక్కభూమే"అనిరైల్వే శాఖ మంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రిగారు నేడు యిక్కడ అన్నారు: పశ్చిమ బెంగాల్ జాతీయ విద్యాసంఘ వార్షికోత్సవంలో మంత్రి యింకా ఇలా ప్రసంగించారు: "ప్రాథమిక, సెకండరీ పాఠశాలల్లో విద్యావ్యవసాయవాసనా పూరితమైవుండాలి. దేశంలో నిరుద్యోగం ప్రబలివున్నది. విద్యావంతులైన యువతరగతి వారిలో ఈ నిరుద్యోగం విశేషంగా వున్నది వారి దృష్టి యెప్పుడు గుమాస్తాగిరిమీద నేవుంటున్నది. కనుక విద్యార్థులకు వ్యవసాయవిద్య నేర్పాలి కేవలము వ్యవసాయపాఠాన్నిమాత్రం బోధించడం మాత్రం చాలదు. వారిచేత పొలం పాటు చేయించాలి. కాయకష్టము ఎంతో గౌరవప్రదమైనదనీ వారు తెలుసుకునేట్లు చేయాలి. వ్యాపారం త్యజించి వచ్చిన తర్వాత గ్రామాల్లో వేలకొలది పాఠశాలలు, చాలా కళాశాలలు వెలిసినవి గ్రామపరిసరాల్లో వున్నప్పటికి అవి పట్టణ పాఠశాలల సంప్రదాయాలకు లోబడిపోయినవి. ఇవి గూడా గుమాస్తాలనే తియారుచేస్తున్నవి. ఈ పాఠశాలలను, కళాశాలలను పునర్నిర్మించి వ్యవసాయానికి, చేతిపనులకు ప్రాధాన్యం యిస్తారని ఆశిస్తున్నాను. ఇప్పుడు దేశానికి వ్యవసాయ విద్య, వృత్తి విద్య అత్యావసరము. నిరుద్యోగ సమస్యపరిష్కారానికి యింతకంటె వేరు మార్గంలేదు. విద్యావంతులకు యువకులు గుమాస్తా పనినుండి భూమికిమరలి పట్లయితే జీవితప్రమాణాలు, జీవితపద్ధతులు సమసువుతవి. సంఘ స్థిరత్వానికి యిట్టి సమత్వం అత్యావసరము." ఈ పట్ట ప్రదాన సభకు ప. బెంగాల్ గవర్నరు అధ్యక్షత వహించారు.

అరబ్బులీగు రాజకీయ సంఘ సమావేశం

కైరో, డిసెంబరు 22: అరబ్బులీగు రాజకీయ సంఘ సమావేశం గతరాత్రి ఇక్కడ రెండుగంటలసేపు జరిగింది. తర్వాత రేపటికి వాయిదాపడింది వీరు పాలస్తీనా, ట్యునీషియా సమస్యలను చర్చించినట్లు తెలిపింది.

పంచవర్ష ప్రణాళికకు దెబ్బ

భాషా రాష్ట్రాలనిర్మాణం ప్లానింగ్ మంత్రి సందా అభిప్రాయం

బొంబాయి, డిసెంబరు 21: భాషా రాష్ట్రాల నిర్మాణం కొంతవరకూ పంచవర్ష ప్రణాళికను మార్చటానికి కారణమౌతవని ప్లానింగ్ మంత్రి నందా నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

పథకం నెరవేరే నిమిత్తం అన్నిటినీ వాయిదా వేయవలసి ఉన్నదనీ, అయితేఇప్పుడు భాషారాష్ట్రాలస్థాపన తప్పనిసరిగా తోస్తున్నదనీఅన్నారు

పెద్దపరిశ్రమలను, చిన్నపరిశ్రమలను అభివృద్ధి చెయ్యాలి

శ్రీ విశ్వేశ్వరయ్యగారి ఉద్బోధ

బొంబాయి, డిశంబరు 21. 'జిల్లాలో పెద్దపరిశ్రమలు, చిన్న పరిశ్రమలూ రెండూ అభివృద్ధికావడం అవసరము. భారీపరిశ్రమలు, పెద్దపరిశ్రమలు సైనిక బలానికి, రక్షణకు అత్యావసరము. ఈ పరిశ్రమల ప్రాయం లేకుండా ఏపాశ్చాత్యదేశమూ సౌభాగ్యవంతం కాలేదు. గ్రామప్రజలకు పనులుకల్పించడానికి, ముఖ్యంగా సంవత్సరం పొడుగునా వ్యవసాయపనులు లేని వారికి పనులుకల్పించడానికి చిన్నపరిశ్రమలు అవసరము' అని యావద్భారత ఉత్పత్తివార్ల సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎం. విశ్వేశ్వరయ్యగారు నేడు ఇక్కడ ఉద్బోధించారు

సంస్థ త్రైమాసికసభలో ఉపన్యసిస్తూ విశ్వేశ్వరయ్యగారు ఇంకాఇలా అన్నారు.

"ఉత్పత్తిని అదాయమును హెచ్చించడమూ, ప్రజలకు క్రమశిక్షణము, స్వయంసహాయము, సమష్టికృషి పెర్చడమూ గ్రామప్రాంత పరిశ్రమాభివృద్ధి ఉద్దేశ్యమైవున్నది. ఇనుము, ఉక్కు భారీయెత్తున ఉత్పత్తి చేయడానికి విదేశీయ పెట్టుబళ్ళను ఆకర్షించడం ప్రభుత్వం చర్యగైకొన్నందుకు సంతోషిస్తున్నాను పరిశ్రమలలో కర్తవ్య పరిపాలనానిష్ఠ, క్రమశిక్షణఅత్యావసరము. అనేకపరిశ్రమలలో క్రమశిక్షణ పరిగాలేదు. నిర్ణీతకాలం పనిచేయాలనే నిబంధనను సరిగా పాటించడం లేదు. బంధుప్రీతి, లంచగొండితనము మున్నగు అకార్యములను నిర్మూలించడానికి ప్రభుత్వంవారు, ప్రజలుపూనుకోవాలి. పనిసమర్థంగా జరగేటట్లు, పనివారు సరిగాప్రవర్తించేటట్లుచూడడానికి ముగ్గురు ప్రవీణులతో కూడిన ఒక సంఘాన్ని యేర్పరచాలి."

పంచవర్షప్రణాళిక సభవారి అమోదం పొందింది. కంట్రోల్సునుపూర్తిగా తూర్చి వేయాలని సభవారు కోరారు.

రాష్ట్రనిర్మాణ వ్యవహారంపై నగరంలో నాయకుల సంప్రతింపులు

ఉపాధ్యక్షుడు డా. రాధాకృష్ణన్ తో శ్రీ ప్రకాశం ప్రభృతుల సమావేశం

మద్రాసు, డిసెంబరు 22. మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారు ఇవాళ త్యాగరాయనగరంలోని తమ నివాసంలో ఉదయం ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారితోను నిన్న సాయంత్రం తమిళ కాంగ్రెసు అధ్యక్షులు డాక్టరు పి. సుబ్బరాయన్ గారితోను ఆంధ్రరాష్ట్ర విధిజనను గూర్చి, తీసుకోవలసిన చర్యలను గూర్చి సంప్రదింపులు జరిపారు.

సంజీవరెడ్డి, డాక్టరు సుబ్బరాయన్ గారలు, కె. కామరాజనాడారుగారితో సంప్రదింపులు జరిపారు శ్రీ సంజీవరెడ్డిగారు ఇవాళ ఉదయం టంగుటూరి ప్రకాశం పంతులుగారిని రెండవసారి కలుసుకొని తమ సంప్రదింపులను కొనసాగించారు. తెజావాడ గోపాలరెడ్డిగారు నిన్నరాత్రి రాజగోపాలాచారిగారిని చూచి మాట్లాడారు.

సంజీవరెడ్డిగారు భారత రిపబ్లిక్ ఉపాధ్యక్షులు డాక్టరు రాధాకృష్ణగారిని ఇవాళ కలుసుకుంటారు.

అన్నివర్గములవారు జనవరి 4 వ తేదీన రానున్న న్యాయమూర్తి వాంఛూగారిపద్ద పాత్యపరంజామా సమర్పించు సన్నాహాలకు ఉపక్రమిస్తున్నారు.

టంగుటూరి ప్రకాశంపంతులుగారు భారత రిపబ్లిక్ ఉపాధ్యక్షులు డా॥ సర్వేపల్లి రాధాకృష్ణపండితులు ఇవాళ 4½ గం. లకు రాధాకృష్ణగారి బసలో సమావేశమయ్యారు.

రాష్ట్రప్రభుత్వానికి వర్తమానం రాలేదు

ఆర్థికమంత్రి ప్రకటన

మదరాసు, డిశంబరు 22. ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం విషయమై ప్రధాన మంత్రి నెహ్రూ ప్రకటన ననుసరించి రాష్ట్రప్రభుత్వమునకు ఇండియాప్రభుత్వము నుండి అధికార పూర్వకముగ వర్తమానం చేరనట్లు తెలుస్తున్నది. అధికార పూర్వకముగ అందిన దరిమిలా గాని రాష్ట్ర నిర్మాణం సందర్భంలో ప్రభుత్వ స్థాయిలో పని ప్రారంభం కాదని అధికారవర్గాలలో చెప్పారు. ఇవ్వాళో రేపోవర్తమానం అందవచ్చని కూడ అనుకుంటున్నారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర నిర్మాణము కవున్సిల్ భవిష్యత్, తత్సంబంధమైన ఏర్పాట్లు గురించి ఇడిప్పుడే ఏమీచెప్పటానికి వీలులేదని ఆర్థికమంత్రి అన్నారు

కేంద్రప్రభుత్వం తప్పనిసరిగ అంగీకరించ వలసరంలేకపోయినా మదరాసు అసెంబ్లీ ఈ విషయమై అభిప్రాయ మివ్వవలసి వుంటుందని కూడ శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

హైదరాబాద్ కౌల్దారీ చట్టం సవరణబిల్లు

మార్చి బడ్జెట్ సమావేశంలో ప్రతిపాదన

హైదరాబాదు, డిసెంబరు 21. సంవత్సరానికి రూ. 3,600 ల ఆదాయ మిచ్చేపాటి మేడను భూమి గరిష్ఠ ప్రమాణంగా నిర్ణయించడానికి హైదరాబాదు కవులుదారీ, వ్యవసాయ భూములచట్టంలో చేయతలపెట్టిన సవరణబిల్లును హైదరాబాదు ప్రభుత్వంవారు మార్చిలో జరగనున్న బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెడతారు. ఈ విషయం ప్రభుత్వంవారు బుట్టదాఖలుచేశారని ప్రచండమైన పుకార్లను ఖండిస్తూ అధికారవర్గ ప్రతినిధి ఒకరు "ముసాయిదా తయారుకావడం అని వార్యంగా ఆలస్యమైనంగునదానిని ఈవరలో అమలోన్ను ప్రకారం ఈ శీతాకాల సమావేశంలో నే ప్రవేశపెట్టడం పడలే"దని చెప్పారు

ఈ సవరణబిల్లు ముసాయిదాకు తుదిమెరుగులు దిద్ది అంతిమ స్వరూపమివ్వడంలో కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీవారు ప్రస్తుతం వ్యాపృతులైయున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం ఈ బిల్లును ప్రభుత్వంవారు త్వరలోనే గజెట్టులో ప్రకటింపనున్నారు. (స్వ. వి.)

నెహ్రూ ప్రకటన ప్రకారం ఆంధ్రరాష్ట్ర నిర్మాణం

తమిళనాడు కాంగ్రెస్ సంపూర్ణమోదం

శ్రీరాములుగారి మరణానికి సంతాప ప్రకటన

మదరాసు, డిసెంబరు 22: ఆంధ్రరాష్ట్రనిర్మాణ సందర్భంలో భారతప్రధానమంత్రి పండిత జవహర్‌లాల్ నెహ్రూ చేసిన ప్రకటనకు హృదయపూర్వక స్వాగత మిస్తూనూ, ఈ విధ జనసంఘ వ్యవహారాల్లో తోడ్పడటానికి కామరాజ నాడారు ప్రభృతులుగల ఒక ఉపసంఘాన్ని నియమిస్తూనూ తమిళకాంగ్రెసు కార్యవర్గము ఇవాళ ఉదయం తీర్మానం చేసింది పొట్టి శ్రీరాములుగారి మృతికి సంతాపం తెలుపుతూ కార్యవర్గంవారు తీర్మానించారు.

తమిళనాడు కాంగ్రెస్ ప్రస్తుత కార్యవర్గం కడపటి సమావేశం యీవాళ ఉదయం అధ్యక్షులు డా॥ పి. సుబ్బరాయన్ గారి అధ్యక్షతను మూంటరోడు ప్రభుత్వ భవనం ఎస్టేటువారు కుగల కానసభా కాంగ్రెసు పార్టీ ఆఫీసులో జరిగింది. మొత్తం 14 మంది కార్యవర్గ సభ్యులలో 9 మంది సభకు హాజరైనారు. అధ్యక్షుడు డా॥ సుబ్బరాయన్ గారు శ్రీయుతులు కామరాజ నాడార్, అర్థికమంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం, యం. భక్తవత్సలం, బి పరమేశ్వరన్, పి. పి. సుబ్బయ్య, టి. చెంగల్వరాయన్, ఆర్. గురుస్వామి నాయుడు. యన్. రామకృష్ణయ్యర్ గార్లు సభకు హాజరైన వారిలోఉన్నారు. ముగ్గురు ప్రత్యేక ఆహ్వానంమీద హాజరైనారు.

కమిటీవారు దాదాపు రెండు గంటలసేపు ప్రస్తుత పరిస్థితు లన్నిటిని గూర్చి చర్చజరిపి యీక్రింది తీర్మానాలను గానించారు.

"శ్రీపొట్టి శ్రీరాములు మరణమునకు యీ కమిటీవారు తమ గాఢ సంతాపం ప్రకటిస్తూ ఆయన కుటుంబానికి హార్దిక సానుభూతిని తెలియజేస్తున్నారు."

ఆంధ్రరాష్ట్ర నిర్మాణము విషయమై ప్రధాని నెహ్రూగారు చేసిన ప్రకటనను యీ కమిటీవారు హృదయపూర్వకముగా ఆమోదిస్తూ ఆంధ్రరాష్ట్ర విధిజన విషయమై ఏర్పడే అన్ని ప్రశ్నలు సమస్యలు శీఘ్రగమనిస్తూ అవసరమైన చర్యలను తీసుకొనేందుకు, యీ కమిటీ యీ, దిగువ సభ్యులుగల ఉపసంఘమును నియమిస్తున్నది"

డా॥ పి. సుబ్బరాయన్, శ్రీ కామరాజ్ నాడార్, శ్రీ యం. భక్తవత్సలం శ్రీ సి. పి. సుబ్బయ్య శ్రీ టి. చెంగల్వరాయన్ గార్లు—

ఇండియా ప్రభుత్వం తయారు చేసిన పంచవర్ష ప్రణాళికయందు కమిటీవారు ఆమోదం తెలియజేస్తూ ఆ ప్రణాళికను అమలు పరచే విషయమై కాంగ్రెసు వాదులు ప్రజానీకము సంఘర్షణ సహకారము ఉత్సాహముతో పనిచేయాలని యీ కమిటి కోరుతున్నది.

తంజావూరు తుపాను

"ఇటీవలి తుపానువల్ల నష్టపడ్డ తంజావూరు తిరుచి జిల్లాల ప్రజలకు మరియు చుట్టుప్రక్క ప్రదేశాలలో నష్టపడ్డవారికి యీ కమిటీవారు తమ అనుతాపమును తెలుపుతూ యిందుకుగాను ఏర్పడియున్న రాష్ట్రపతుపాను బాధితుల సహాయ నిధికి జిల్లా కాలూకా, పట్టణ కాంగ్రెస్ కమిటీలను కాంగ్రెసు వాగులను యితర ప్రజలను, ధనము ఆహార వస్తువులు, వస్త్రములు తొందరగా పనూలు చేసేపంచాలని కోరుతున్నారు."

"ఆచార్యభావే ఆరోగ్యస్థితి ఇంకా ఆందోళనకరంగానే వుంది"

ఔషధం సేవించినా గుణం కన్పించలేదని చెండిల్ వార్త

పాట్నా, డిసెంబరు 21: బీహారు ముఖ్యమంత్రి శ్రీ కృష్ణసిన్హాగారి ప్రార్థనపైన ఆచార్య వినోబాభావే గారు ఇవాళ మధ్యాహ్నం 12-30 గంటలకు మందు పుచ్చుకొన్నారు. వైద్యుల సలహాలు వినమని ఆచార్య భావేను ఒప్పించేటందుకనే ముఖ్యమంత్రి ప్రత్యేకం పనికట్టుకొని రెవిన్యూమంత్రి కృష్ణవల్లభసహాయ్‌గారితో పాటు విమానంలో ఇక్కడికి వచ్చారు.

మందయితే పుచ్చుకొన్నారుగాని ఆచార్యభావేఆరోగ్యపరిస్థితి యింకా గడ్డుగానేఉన్నట్లు బీహారు రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి రామలఖన్ సింగ్ యాదవగారికిపంపిన టెలిఫోన్ వర్తమానాన్ని బట్టి తెలుస్తున్నది.

ఆచార్యభావేను మాడడానికై డా॥ టి యన్. బెనర్జీ, డా॥ ఎ. ఎహెచ్ అనే బీహారు ఘనవైద్యు లిద్దరు ఇవాళ మధ్యాహ్నం విమానంలో చండీల్ వెళ్లారు.

ఆచార్యభావే పరీక్షకు డా॥ రాయ్ ప్రయాణం

కలకత్తా, డిసెంబరు 22: ఆచార్య వినోబాభావేను పరీక్షించడానికి పశ్చిమబెంగాలు ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్‌గారు నేటి ఉదయము ప్రత్యేక విమానంలో చండిల్‌కు బయలుదేరి వెళ్లారు. ఆచార్యకు తీవ్రమైన మలేరియా జ్వరంతోబాధపడుతున్నారు వారిపరిస్థితి సంతృప్తికరంగా లేదు కలకత్తాకు తిరిగివచ్చేటప్పుడు డా॥ రాయ్ అధ్యక్షునితో కలిసివస్తారు అధ్యక్షుడు కూడా ఆచార్యభావేను చూడడానికి చండిల్ వెళ్లుతున్నారు.

ఆచార్య భావేకు బాలరాజమహర్షిమందు

నాగపూరు, డిసెంబరు 22 తమ ఆరోగ్య పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉండీ కూడ మందులు పుచ్చుకోవడానికి నిరాకరిస్తున్న ఆచార్య వినోబాభావేగారికి ఆంధ్రదేశ వాస్తవ్యులైన బాలరాజ మహర్షిగారు ఇవాళ విమానంలో ఒక మూలికల మందు పంపించారు. ఈమూలికల మందు పుచ్చుకోవడానికి ఆచార్య భావేగారు బహుశా ఆక్షేపింపరని బాలరాజ మహర్షి గారు ఆశించారు.

గురుగోవిందసింగ్ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ డిశంబరు 21 సిక్కుల 10వ గురువుగురు గోవిందసింగ్‌కు నేడు ఆయన జన్మదినోత్సవ సందర్భంలో భారత ప్రధాని నెహ్రూ తోహా ర్లు చేశారు. గురుగోవిందసింగ్ మహావ్యక్తి. భారతజాతిని దిద్దడంలో ఆయన అఖండమైన కృషి చేశారు అన్నారు.

రాష్ట్రపతి రాజేన్‌బాబు కలకత్తా ప్రయాణం

దారిలో వినోబాభావే యోగక్షేమ విచారణ

న్యూఢిల్లీ, డిసెంబరు 22: రాష్ట్రపతి రాజేంద్రప్రసాదుగారు సైనిక కార్యదర్శి మేజర్ జనరల్ ఛటర్జీగారితోసహా నేడు ఉదయం' విమానంలో కలకత్తాకు బయల్దేరారు.

దారిలో వారు జంషెడ్పూరులో దిగి, అక్కడినుంచి చందిల్ వెళ్లి ఆచార్య వినోబాభావేను చూచి వస్తారు.

ఢిల్లీ ఆరోగ్యమంత్రి డాక్టరు సుశీలాఅయ్యర్ కూడా రాష్ట్రపతితోపాటు చందీల్ దాకా వెళ్ళవస్తుంది.

ప్రకాశంగారి ఎన్నిక దావా

మద్రాసు, డిసెంబరు 22: మద్రాసు హార్బరు నియోజకవర్గంనుంచి మదరాసు అసెంబ్లీకి వచ్చిన డా॥ ఉడిపి కృష్ణరావుగారి ఎన్నిక చెల్లదేవరదని టంగుటూరి ప్రకాశంపంతులు గారు వేసిన ఆక్షేపణ దరఖాస్తుపై మద్రాసు ఎన్నికల విచారణ సంఘంవారు ఇవాళ ఇద్దరివలసిన తీర్పును డిసెంబరు 24 వ తేదీకి వాయిదా వేశారు.

ప్రతిదేశానికీ తన సహజ సంపదపై హక్కు

సమితి సాధారణసభ తీర్మానం

విక్కరాజ్యసమితి, డిసెంబరు 22: ప్రతిదేశానికీ తన సహజసంపదలను విని యోగించుకొనే హక్కు కలదని గుర్తించి సమితి సాధారణసభ గత రాత్రి తీర్మానించింది.

సమితిలో సభ్యత్వం కలిగివున్న దేశాలన్నీకూడా ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ, ఈ విషయంలో విదేశ సర్వాధికార ప్రతిపత్తికి భంగం కలిగేటట్లు ప్రవర్తించరాదనికూడా ఈ తీర్మానంలో సూచించబడింది. ఐతే, సమితిలోని దేశాలు తమ సహజ సంపదలను జాతీయంచేసే సందర్భంలో, తమ సర్వాధికార ప్రతిపత్తికి భంగం లేకుండా చూసుకొంటూ, రక్షణ పరస్పర విశ్వాసము, ఆర్థిక సహకారముల దృష్ట్యా పెట్టుబడి లభ్యమయేటందుకు వీలు కల్పించుకోవడం మంచిదనికూడా తీర్మానం సిఫారసు చేసింది. తీర్మానంలోని తీర్మానాన్ని ఇండియా ప్రతిపాదించింది.

మొత్తం తీర్మానం 36 ఓట్లు అనుకూలంగా 4 వోట్లు ప్రతికూలంగా వచ్చి నెగ్గింది. 20 మంది వోటు చేయలేదు. ప్రతికూలంగా వోటు చేసిన దేశాలు-అమెరికా, బ్రిటన్, న్యూజీలాండ్, దక్షిణాఫ్రికా.

ఇండియా ప్రతిపాదించిన భాగం 39 వోట్లు అనుకూలంగా, 5 వోట్లు ప్రతికూలంగావచ్చి, ఆమోదింపబడింది. 16 మంది వోటు చేయలేదు.

గంటల పంచాంగం

నందన సం॥ పౌషమాస శుక్ల పంచమి 1952 సం॥ డిసెంబరు 28 మంగళవారం
ఉ॥ పంచమి ప 3-18 పూర్వా ప 4-0 నక్షత్రం రా 1-11 ల 2-48 కు.
శు॥ అష్టమి డిసెంబరు 24 బుధవారం
బు॥ అష్టమి ప 12-29 ఉ॥ పూర్వా ప 3-58 నక్షత్రం రా 2-36 ల 4-9 కు.

ఆంధ్రపత్రిక

ఒరవేయకి యొసరించిన పరివారం
యుప్రియమా కన తమలమున కగు లా
భారులకు నవియకునికి వరాయణమను
పరమధర్మపరమం శ్రీవిన్-(మహాభారతము)

నందన సం॥ పౌషమాస శుక్ల పంచమి
మంగళ వారం

సాహిత్య పరిషత్తు

సంగీత సాహిత్యాది లలిత కళలు దేశవైజ్ఞానిక స్థాయికీ, సంస్కృతికి చిహ్నాలు; జాతి జాగరికతకు ఇవి కొలమానాలు వీటి వికాసాన్ని, అభివృద్ధినీ నిర్లక్ష్యంచేసే ఏజాతీ ముందుకు సాగ లేదు

మన దేశ చరిత్ర, మన విజ్ఞాన సంపద ఎంత ప్రాచీనమైనదో, మన సాహిత్యంకూడా అంతే ప్రాచీనమైనది. దేశ చరిత్రలో ప్రళయకారకమైన సంఘటనలు జరిగి బ్రహ్మాండమైన పరివర్తనం సంభవించినప్పటికీ, మన విజ్ఞానాన్ని, మన సాహితీవిశిష్టతను, జాతీయ వ్యక్తిత్వాన్ని చెక్కుచెదరకుండా కాపాడుకొగలిగాము. సహజసిద్ధమైన మన ఉన్నత సంప్రదాయాలకు భంగంరాని పద్ధతిలో ఎప్పటికప్పుడు పాత కొత్తల మేలు కలయికను సృష్టించుకొని, వివిధ రంగాలలో సాధ్యమైనంతవరకు ఇవ్వవికాసాన్ని సాధించగలిగాము. బహుభాషాయుతమైన భారతభూమిలో ఆంధ్ర జాతి కూడా తన పాత్రను తాను యథారీతిగా నిర్వహించి ప్రతిభను నిలుపుకొగలిగింది.

ప్రత్యేక సాహిత్య పరిషత్తును ఒకదాన్ని స్థాపించి దేశంలోని వివిధ భాషలలో వున్న సాహిత్యాభివృద్ధికి దోహదం చేయడానికి భారత ప్రభుత్వం సంకల్పించింది దక్షిణాపథంలో సంగీత కళాభివృద్ధికి ప్రత్యేక పరిషత్తును స్థాపించిన కేంద్ర ప్రభుత్వం దేశీయ సారస్వతాభివృద్ధికి కూడా ఇట్టి ప్రయత్నాన్ని తలపెట్టడం హర్షించవలసిన విషయం.

"ఉన్నత సాహితీప్రమాణాలను ఏర్పరిచి, దేశంలోని వివిధభాషలలోజరిగే సాహిత్య కృషిని సమన్వయపరచడానికీ, తద్వారా దేశ సాంస్కృతిక ఐక్యతను అభివృద్ధి చేయడానికీ- ఈ పరిషత్తు పూనుకుంటుంది," అని భారత ప్రభుత్వ ప్రకటన దీని లక్ష్యాన్ని స్పష్టపరుస్తున్నది.

ప్రాంతీయ సాహితీ సమాజాలకూ, విశ్వవిద్యాలయాలకూ మధ్య వున్నహిత సహకారాన్ని పెంపొంద జేయడానికీ, ఒక దేశీయ భాషలో వెలువడే ఉత్తమ సాహిత్యాన్ని మరొక దేశీయ భాషలోకిగాని, విదేశీయ భాషలలోకిగాని అనువదింప జేయడానికి, నిఘంటువులు, విజ్ఞానసర్వస్వాలు ప్రచురించడానికీ, దేశభాషా లిపులను సంస్కరించి అభివృద్ధి చేయడానికీకూడా పరిషత్తు సహాయపడ దలచినట్లు అధికార ప్రకటనలో వున్నది.

ఒక ప్రాంతీయ భాషలో వెలువడే ఉత్తమసాహిత్యాన్ని యావద్భారత దేశం అవగాహన చేసుకొనడానికి ఈ కృషి ప్రయోజనకరంగా పరిణమిస్తుంది.

ప్రభుత్వం సంకల్పించిన ఈ కృషిని సాహితీపరులందరూ తప్పక హర్షిస్తారనే చెప్పవచ్చు. పరిషత్తు అధ్యక్షుడినీ రిపబ్లిక్ అధ్యక్షుడే నియమిస్తాడు; కోశాధికారిని కేంద్ర ప్రభుత్వమే ఏర్పరుస్తుంది. దీన్నిబట్టి ప్రత్యేక కార్యవర్గం, సాధారణ సమితి వున్నప్పటికీ, పరిషత్తు సాగించే నిర్మాణకార్యక్రమంలో ప్రభుత్వానికి కొంత వరకైనా ప్రత్యక్ష బాధ్యత వుంటుందనే భావించాలి.

ప్రజా బాహుళ్యంలో సాహిత్యాభిలాషను ప్రోత్సహించడానికీ, పెంపొంద జేయడానికీ పనికివచ్చే ప్రచారసాధనాలను (బహుశా పత్రికలను కూడా) ఈ పరిషత్తు ఉపయోగించుకుంటుందని తెలుస్తున్నది.

ప్రాంతీయభాషల వికాసానికీ, ఆయాభాషల సారస్వతాభివృద్ధికీ దేశభాషా పత్రికలు ఎంతో కాలంనుంచే అమూల్యమైన సేవచేస్తున్నవి. నిఘంటువుల, విజ్ఞాన సర్వస్వాల ప్రచురణకృషిని కూడా కొంతవరకు సాగించినవి.

కాబట్టి పరిషత్తు సాధించే ఫలితాల ప్రచారంలోనే గాక, పరిషత్తు కార్యాచరణ నిర్ణయాలలో కూడా దేశభాషా పత్రికలు విశేషంగా సహాయపడగలవు. అందుచేత పరిషత్తులో వీటికి తగిన ప్రాతినిధ్యం వుండితీరాలి.

పంచవర్ష ప్రణాళిక అమలులో ఇంజనీర్ల పాత్ర

ప్లానింగ్ మంత్రి గుల్జారీలాల్ నందా ఉద్బోధ

రూర్కీ, డిసెంబరు 21: "భారత దేశ ఆర్థిక పునర్నిర్మాణ కర్తవ్యంలోను, సాగరికత పునర్నిర్మాణ కర్తవ్యంలోను తమ బాధ్యతలు జాగ్రతపడి హెచ్చుతున్నవని ఇంజనీర్లు గ్రహించాలి. వివిధ ప్రాజెక్టులను ఇంజనీర్లు బాగా నిర్మించడం మాత్రమే గాక సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో నిర్మించాలి" అని ప్లానింగ్, ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా గారు నేడు యిక్కడ ఇంజనీర్లను ఉద్బోధించారు.

రూర్కీ ఇంజనీరింగ్ విశ్వవిద్యాలయశాస్త్రవ పట్టప్రదానసభలో ఉపన్యసిస్తూ శ్రీ నందా గారు ఇంకా యిలా అన్నారు: "ప్రజలకు సేవచేసే మహత్తరమైన అవకాశమును పంచవర్ష ప్రణాళిక ఇంజనీర్లకుకలుగజేస్తున్నది. ఈ అవకాశంతో పాటు ఇంజనీర్ల బాధ్యతలు గూడా హెచ్చుతున్నవి. ఈ బాధ్యతా నిర్వహణలో ఇంజనీర్లు దేశ ప్రత్యేకావసరములను, పరిస్థితులను దృష్టిలో వుంచుకోవాలి. ఈ ప్రణాళిక అమలుకు కావలసిన 2,069 కోట్ల పెట్టుబడిద్రవ్యంలో1,300కోట్లు ఇంజనీర్లు ఖర్చు చేయదగిన ద్రవ్యంగా వుంటుంది. ఇదిగాక ప్రయోజేటు పారిశ్రామికులు చేసేఖర్చు 400 కోట్ల రూపాయలుగా వుంటుంది. ప్రధానావసరములను ఊహించకుండా పనులు చేస్తే పని ఆలస్యమవడం మాత్రమే గాక ప్రతిఫలం తిక్కువగా వుంటుంది ఈ ప్రతిఫలం గూడా ఆలస్యంగా చేకూరుతుంది. ఇంజనీర్లు ఒక పనిని పూర్తిచేసి మరొక పనిలోనికి వెళ్ళిపట్లువుండాలి. ఏ ప్రాజెక్టుకుతగ్గ సాంకేతిక శాస్త్రజ్ఞులు ఆపనికి వుండాలి ఈ సాంకేతిక శాస్త్రజ్ఞులను తిర్చిదిద్ద చేయడానికి కేంద్ర సంస్థను యెర్పరచాలి. సివిల్ ఇంజనీరింగ్ ప్రపంచంలో రూర్కీ కళాశాల ఖ్యాతి గాంచి వున్నది. ఈ కళాశాల విద్యార్థులను బాగా తీర్చిదుచేసి, వారిని ఇంజనీరింగ్ వృత్తికి తగిన వారినిగా చేయాలి."

కళాశాల ఛాన్సెలర్ కె. ఎమ్. మున్షీ, శ్రీమతిలీలావతి మున్షీసభను అలంకరించారు. శ్రీ మున్షీ నందా గారినిసభవారికి ఎరుకపర్చుతూ ప్లానింగ్ కమిషను నివేదికకు ముఖ్యంగా నందా గారే బాధ్యుడని అన్నారు. పంచవర్షప్రణాళికను అమలు చేయడంలో ఇంజనీర్లు ప్రముఖపాత్రి వహించవలసి వుంటుందన్నారు.

ప. బెంగాలు ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ గారు సూట్లాడుతు పంచవర్షప్రణాళికఅభ్యుదయశకారంభకమని యీ అభ్యుదయ శకంలో యింజనీర్లు ప్రముఖ పాత్రిధారులుగా వుంటారని అన్నారు. స్థలభావంవల్ల 1500 దరఖాస్తులలో 200 మంది మాత్రమే చేర్చుకొన వీలైందని రాయ్ గారు అన్నారు 254 గురు పట్టాలు పుచ్చుకొన్నారు.

చైనా, కొరియా యుద్ధ ఖైదీలమూక ఉమ్మడి హత్య

సమితి ఖండించాలని రిష్యాతీర్మానం

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 21: అమెరికా సాయుధబలగాలు పాక్ గాందీవిలోని కొరియా, చైనా యుద్ధ ఖైదీలను మూక ఉమ్మడిగా హత్య చేశాయనీ, ఈ చర్యను ఖండించాలనీ సోవియట్ రష్యా ప్రతిపాదించిన తీర్మానం నేడు సమితి సాధారణ సభి సమావేశ చర్చనీయాంశాలలో చేరింది. సాధారణసభి సారధ్యసంఘం ప్రత్యేక సమావేశంలో ఈ నిర్ణయం చేసింది.

సాధారణసభి నెటి సమావేశంలో నే ఈ తీర్మానాన్ని చర్చించాలని రష్యా ప్రతినిధి గ్రామికో పట్టుపడ గట్టిగా కోరాడు కాని, చాలా ప్రతినిధి వర్గాలు తాము చర్చకు సిద్ధంగా లేరని తెలిపి సందువల్ల ఈ అంశం చర్చనీయాంశాలలో చేర్చబడింది.

సోవియట్ తీర్మానం ఓటమి

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 22. చైనా, కొరియాలకు చెందిన 1400 మంది కమ్యూనిస్టు ఖైదీలను, అటం ఆయుధాల పరీక్షు నిమిత్తం గినీపందులు మాదిరిగా అమెరికా పంపారని సోవియట్ ప్రతినిధి ఆండ్రీగ్రోమికో నేడు అమెరికా ప్రభుత్వంపై నేరారోపణ చేశాడు. గత సంవత్సరం మేలో ఈ 1400 మందినీ పంపడమైందని ఆయన అన్నారు అదేనెలలో అమెరికాతెలారులు 18 మంది ఖైదీల కనుగడ్డు పెరికి వేశారు. నిప్పులు గుప్పే ఆయుధాల పరీక్షలో 800 మంది ఖైదీలను నిలువునా కాల్చివంపారు. అని గ్రోమికో ఆరోపించాడు.

కొరియాలో యుద్ధఖైదీలను మూక ఉమ్మడిగా హత్యచేసినందుకు అమెరికన్లను శిక్షించాలని తమ తీర్మానాన్ని సమితి సాధారణసభిలో ప్రతిపాదిస్తూ గ్రోమికో ఈ ప్రసంగం చేశారు.

ఈ చర్చ గతరాత్రి అర్ధరాత్రికి 25 నిమిషాలు ముందు (న్యూయార్కు టైము) ప్రారంభమైంది. అమెరికా తరపున ఎర్నెస్ట్ గ్రాస్ రష్యా అసత్య కరమైన అర్ధరాత్రి ప్రచారం ప్రారంభించిందన్నారు. తెల్లవారు జాము వరకూ జరిగింది. తుదకు తీర్మానం నిరాకరించబడింది.

సమితికి చైనా అధిక్షేపణ

లండన్, డిసెంబరు 21: పాక్ గాందీవిలోని అమెరికా కాపలాదళం అక్కడి చైనా, కొరియా యుద్ధఖైదీలలో 87 మందిని చంపి, 120 మందిని గాయపరిచిందనుకు చైనా నేడు సమితికి అధిక్షేపణ తెలిపింది. చైనా విదేశాంగమంత్రి చౌ ఎన్ లయ్ సమితి అధ్యక్షుడు లెస్టర్ పియర్సన్ కు కేబుల్ ద్వారా ఈ అధిక్షేపణను పంపినట్లు బీజింగ్ వార్తాసంస్థ తెలిపింది.

యుద్ధఖైదీల యాజమాన్యం

టోక్యో, డిసెంబరు 21: సమితి కొరియా యుద్ధఖైదీలను దక్షిణ కొరియన్లకు అప్పజెప్ప చూస్తున్నదనీ, ఈ సందర్భంలో సంప్రతింపులు జరుగుతున్నాయనీ ఇటీవల చెలువడిన వార్తలలో నిజంలేదని మేజర్ జనరల్ థామస్ హెల్రిన్ నేడు ప్రకటించారు. ఈయన కొరియాలో సమితి తాలూకు కమ్యూనికేషన్స్ కమాండ్ అధిపతి.

యుద్ధగతి

సీయోల్, డిసెంబరు 21: కొరియా యుద్ధరంగం ఇవ్వాళకూడా స్తబ్ధంగా నేవుంది పశ్చిమ రంగంలో మాత్రం 150 మంది చైనావారు రెండు స్థానాల మధ్యకు చొరబడి సమితి సేనలను వెనకకు తరిమివేశారు. కాని దరిమిలాను సమితి సేనలు తిరిగి తమ స్థానాలాక్రమించినవి. బ్రిటిష్ బిమూలాలు కమ్యూనిస్టు స్థానాలపై దాడులు జరిపాయి. ఉత్తర కొరియావారు నేడు, తాము సమితి బిమూలాలను ఏడింటిని కూల్చివేశారనీ, తొమ్మిదింటికి నష్టం కలిగించారనీ ప్రకటించినట్లు మాస్కో రేడియోలో చెప్పారు. గత రాత్రి పాంగ్యాంగ్ లో విజనవాసాలపై ఎన్నో వందల బాంబులు వేయబడినాయని కూడా ఆ ప్రకటనలో కలదట.

ఇండో-చైనాలో ఫ్రెంచి సేనల నష్టాలు

వియట్మిన్ సేనాని ప్రకటన

హాంకాంగ్, డిశెంబరు 21

వీట్ మిన్ సేనాని జనరల్ వాన్ గూయెన్ నేడు ఒక ప్రకటనలో ఈ ఆరు సంవత్సరాల ప్రాంతో-వీట్ మిన్ పోరాటంలో తాము 250,000 మంది ఫ్రెంచి సైనికులను, వీట్ నాం సైనికులను చంపివేసివున్నట్లు వ్యక్తంచేశారు. ఈప్రకటన న్యూసైనా వార్తాసంస్థ ద్వారా వచ్చింది.

ఈ సంవత్సరం వీట్ మిన్ బలాలకు ఉత్తర వీట్ నాం మైదానంలోను, వాయవ్య వీట్ నాం భూభాగంలో మంచి విజయాలు లభించినట్లుగూడా ఈయన ప్రకటన చెబుతున్నది. విజయాల ఫలితంగా 11 వేల చ॥ మైళ్ల ప్రాంతం మాక్రిందకు వచ్చింది. 140 వేల శిక్షుసైన్యం హతమైపోయింది అని ఈ ప్రకటనలో ఆయన అన్నట్లు ఈవార్తాసంస్థ తెలియజేస్తున్నది.

కామన్వెల్తు సైనిక స్థావరం పికెటింగు

టోకియో, డిసెంబరు 19· జపానీస్ పమ్మెదారులు పెద్ద ఎఱ్ఱజండా పట్టుకొని కామన్ వెల్తు సైనిక స్థావరమును చుట్టుముట్టి పికెటు చేశారు పనివారు లోపలికి వెళ్లకుండా అటకాయించారు. కామన్ వెల్తు సైనిక స్థావరాల్లో పనిచేసే 14 వేలమంది 72 గంటలు పమ్మెచేశారు. జీతం విషయమునను బోనసు విషయమునను అధికారులతో ఒప్పందం కుదరకపోవడంవల్ల ఈ పమ్మె జరుగుతున్నది. మూడు కామన్ వెల్తు సైనిక కేంద్రాల్లో పని యథాప్రకారం జరిగింది. జపానీస్ కార్మికులు ఇచ్చేపనులను సైనికులకు ఒప్పజెప్పారు.

డాక్టరు కిచ్లూకు స్టాలిన్ శాంతి బహుమతి

న్యూఢిల్లీ, డిసెంబరు 22: అఖిల భారత శాంతి సమితి అధ్యక్షుడైన డాక్టర్ సైఫుద్దీన్ కిచ్‌లూ గారికి అంతర్జాతీయ స్టాలిన్ శాంతి బహుమతి బహూకరింపబడినట్లు ఇవ్వాళ ఇక్కడ తెలిసింది

డాక్టరు కిచ్‌లూ ప్రముఖ కాంగ్రెసువాది. ఈయన ఇదివరకు అవిభక్త పంజాబు రాష్ట్ర కాంగ్రెసుకు అధిపతిగా ఉండేవారు. ప్రస్తుతం ఈయన వియన్నాలో ప్రజా-శాంతి కాంగ్రెసు సభిల్లో పాల్గొంటూ వున్నారు.

"మీ కెప్పుడు వీలుగా ఉంటే అప్పుడు మాస్కో వచ్చి యీ బహుమతి పుచ్చుకొని వెళ్లండి మని మాస్కో నుంచి కేబిలు పిలుపువచ్చింది. అంతేగా ఒక వేళ అక్కడికి రావడానికి వీలు లేకపోతే ప్రత్యేక ప్రతినిధి ద్వారా భారతదేశంలో నే స్వయంగా అందజేయిస్తామని కూడ ఆ కేబిలులో తెలుపబడింది

ఈ 65 ఏండ్ల వృద్ధు కాంగ్రెసు ఉద్యమంలోనే కాక 1950 నుంచి భారతదేశమందలి శాంతి ఉద్యమంలో కూడ విశిష్టసిద్ధి తీసుకొంటున్నాడు. ఇటీవలనే పెకింగులో జరిగిన శాంతి సభిలకు భారతదేశం నుంచి వెళ్లిన ప్రతినిధి వర్గానికి ఈయన నాయకత్వం వహించాడు.

ప్రొద్దుటూరులో కలరా

మశూచి వ్యాధులు

15 మంది మరణం

ప్రొద్దుటూరు, డిసెంబరు 20: ఒక వారం రోజులనుంచి ప్రొద్దుటూరులో కలరా, మశూచి వ్యాధులు తీవ్రంగా వ్యాపిస్తున్నవి. ఇంతవరకు 25 మందికి మశూచి పోసినట్లు 15 మంది మరణించినట్లు తెలుస్తున్నది. 10 మంది కలరా వ్యాధివల్ల కూడా దుర్మరణం పాలయిపోయినట్లు స్థానిక అధికారుల ద్వారా తెలియవచ్చింది. మున్సిపల్ ఆరోగ్యశాఖవారు ఆ వ్యాధుల నివారణకు తీవ్రంగా కృషిచేస్తున్నారు. బావులలో క్రిమిసంహార కాచధూలు కలపడం మొదలయిన చర్యలు తీసుకొనబడుతున్నవి. ఇంతకు పైన కొంత మంది ఉద్యోగులను ప్రత్యేకంగా నియమించారు. గవర్నమెంటు ఆస్పత్రి సమీపంలో ఒక పాక వేసి అక్కడికి రోగులను చేర్చి చికిత్స చేస్తున్నారు. స్వచ్ఛ

బొగ్గుగనిలో ప్రమాదం

ఇల్లెందు, డిశెంబరు 20: ఈ నెల 17 వ తేదీవుదయం 6 గం లకు ఇచ్చట గనిలో పైకప్పుకూలి కార్మికులమీద పడడంవల్ల అయిదుగురు కార్మికులకు తీవ్రంగా గాయాలు తగిలినవి. వారందరిని శ్రీ త్తగుడెంలోని కొలరీ ఆస్పత్రికి తీసుకు పోతుండగా తోవలో ఒక తుతగాత్రుడు మరణించాడు.

(స్వ. వి.)

కలకత్తా ఆంధ్రుని ఆమరణ నిరాహారదీక్ష

కలకత్తా, డిసెంబరు 19: మద్రాసును చీఫ్ కమీషనర్ రాష్ట్రంగా చేయాలని సూచించిన ధార్ కమిటీ రిపోర్టును పండిట్ నెహ్రూ లక్ష్యపెట్టకపోవడం కోదనీయమని, అందుచేత మద్రాసును చీఫ్ కమీషనర్ రాష్ట్రంగాచేస్తూ-ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరగాలనీ, అలా జరుగువరకు తాను యీ నెల 19 వ తేదీ రాత్రి నుండి ఆంధ్ర సోదర సంఘ భవనంలో ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభిస్తున్నానని కలకత్తానుంచి శ్రీ ధవరాసి నాగభూషణరావుగారు తెలియజేస్తున్నారు.

స్టాలిన్‌కు తూర్పు యూరప్ జేజేలు

లండన్, డిశెంబరు 21: స్టాలిన్ 73 జన్మదినోత్సవ సందర్భంలో తూర్పు ఐరోపా రాజ్యాలన్నీ ఆయనకు జేజేలు కొట్టాయి అందరి కళ్లు ఈ జన్మదినోత్సవంపాడు స్టాలిన్ మీద నే వున్నాయని తూర్పు ఐరోపా పత్రికలు వ్రాశాయి.

పాకిస్తాన్ రాజ్యాధిపత్యం

ముస్లిం అయినవాడే వహించే ఏర్పాటు

కరాచి, డిసెంబరు 22; పాకిస్తాన్ రాజ్యాధిపత్యం ముస్లిం అయినవాడే వహించాలని పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తుకు ప్రాతిపదిక సూత్రాలకమిటీసిఫార్సు చేసింది.

ఈ కమిటీ సిఫార్సులను ప్రధాని క్వాజా నజీముద్దీన్ నేడుదయం రాజ్యాంగ పరిషత్తుకు నివేదించారు మరికొన్ని సిఫార్సులు. కేంద్రంలో రెండు శాసనసభిలు, రాష్ట్రాలలో ఒకొక్క శాసనసభి వుండాలి బహుజన పోటింగు, ప్రత్యేక నియోజక వర్గాలు వుండాలి డబ్బుకు సంబంధించిన బిల్లులపై అధికారిందినుసభికు వుండాలి. రాజ్యభాష ఏదైవుండాలో ఈ సిఫార్సులలో లేదు. 1950 సెప్టెంబరులో ఈ కమిటీ సమర్పించిన తాత్కాలిక నివేదికలో రాజ్యభాష 'ఉర్దూ' అయివుండాలని సూచించి వుంది.

డెమాస్కస్ సమీపాన విమాన ప్రమాదం

డెమాస్కస్, డిశెంబరు 21: ఇప్పటకు 56 మైళ్ల దూరంలో ఒక కొండకు కొట్టుకొని, ఒక విమానం కెబ్బతిన్న కారణంగా 10 మంది సిరియన్లు చనిపోయారు. మొత్తం ఈ విమానంలో 15 మంది ప్రయాణం చేస్తున్నారు. అందులో 5 గురు మాత్రం సురక్షితంగా వున్నారు.

చాల్తేరు - కలకత్తాల మధ్య రైళ్ల సరాసరి రాకపోకలు

కటక్, డిసెంబరు 21: ఆంధ్రరాష్ట్ర ఆందోళనమూలంగా ఏర్పడిన 6 రోజుల ఆటంకంతర్వాత కలకత్తా-వాల్తేర్లమధ్య రైళ్ల సరాసరి రాకపోకలు నేడుతిరిగి యథాప్రకారంగా నెలకొల్పబడినవి.

నేడుదయం వాల్తేరులో బయలుదేరిన జనతాఎక్స్ప్రెస్సు, సుమారు 4 గంటలు ఆలస్యంగా విడుస్తున్నప్పటికీ, కలకత్తాదారిని సరాసరి వెళ్లుతున్నది. కలకత్తానుంచి ఇవాళ ఉదయం ఇక్కడికివచ్చిన జనతా ఎక్స్ప్రెసును బరంపురానికి దక్షిణంగా వాల్తేరుదాకా వెళ్ళనిచ్చారు.

కలకత్తానుంచి వాగపూరుమీదుగా నిన్నటిదినం నడిపించిన కలకత్తా మద్రాసు మెయిలు ఈ రాత్రికి వాల్తేరుకు వస్తుంది.

కలకత్తాకు రైళ్లు

మదరాసు, డిశెంబరు 22 కలకత్తా లైనులో నిన్న ఉదయంనుండి బండ్లు యథాప్రకారంగా సహజమైన మార్గంలోనే నడుస్తున్నయి. ఈ ఉదయం 6-50 గంటలకు రావలసిన కలకత్తా మెయిలు 9 గంటలసేపు ఆలస్యంగా రాగలదు.

విశాలాంధ్ర కమ్యూనిస్టేతర మహాసభ జరుగదు

విజయవాడ, డిసెంబరు 22: ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయమై కేంద్ర ప్రభుత్వం జస్టిస్ వాంచూను నియమించడం, మున్నగు అశాజనకమైన చర్యలు తీసికొనుటవల్ల, త్వరలో జరుగవలసివున్న విశాలాంధ్ర కమ్యూనిస్టేతర మహాసభి జరుగదని శ్రీ అయ్యదేవర కాళేశ్వరావుగారొక ప్రకటన చేశారు.

ఆంధ్రరాష్ట్రం విషయమై ప్రధాని నెహ్రూ యిప్పుడు చేసిన ప్రకటనను ఆంధ్రులు స్వీకరిస్తారనుకొనడం భ్రమ అని చెపుతూ మద్రాసు నగరం లేకుండా యేర్పడే ఆంధ్రరాష్ట్రం ఎక్కువ కాలం మనదని మద్రాసుతో కూడిన ఆంధ్రరాష్ట్ర పాలనకై యింకా అనేకమంది ప్రాయోపవేశం చేయగలరని శ్రీ విశ్వనాథంగారు సూచించారు. ఒక వేళ అటువంటి ఆంధ్రరాష్ట్రం యేర్పడడానికి కేంద్రంసబ్సిడీలు ఇవ్వడం అనుమానాస్పదమైన విషయమనీ, ఇప్పుడు మద్రాసునగరం వదలిపోవాలనేవారందరూ ఆనాడుఆందోళన లేవదీయగలరనీ అంటూన్న పరుయంలో సభికులలో ఒకరు శ్రీ విశ్వనాథంగారి మెడలో పూలదండవేసి ఏర్పడనున్న ఆంధ్రరాష్ట్రంలో శ్రీ విశ్వనాథంగారు మంత్రి కావాలని తామాశిస్తున్నామనున్నారు మద్రాసు లేనిఆంధ్రరాష్ట్రంలో తాము మంత్రిగా వుండబోమని శ్రీ విశ్వనాథంగారన్నారు. మద్రాసుతో కూడిన ఆంధ్రరాష్ట్ర సిద్ధికై పార్టీ విభేదాలు పాటించకుండా ఆంధ్రులందరూ కృషి చెయ్యాలనీ, ఆంధ్రుల మేలు కోరే శాసన సభ్యులందరూ రాజీనామా లివ్వాలనీ అంటూ శ్రీ విశ్వనాథంగారు ప్రసంగం ముగించారు

ఈ సభికు నెల్లూరు జిల్లా ఆంధ్ర పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. వెంకటలింగంగారు అధ్యక్షతవహించారు.

మద్రాసు ఆంధ్రజిల్లా కాంగ్రెసు సంఘం అధ్యక్షులు డాక్టరు కె. విశ్వనాథంగారు ప్రసంగిస్తూ మద్రాసును ఆంధ్రులు వగులుకొనడంలో అర్థం లేదన్నారు నెహ్రూ ప్రకటనను శ్రీ సంజీవరెడ్డిగారు వ్యక్తిగతంగా ఆమోదించారనీ, ఆయన నిర్ణయానికి కట్టుబడివుండవలసిన అవసరం తమకు లేదనీ ఏ పార్టీవారు ఈ ఆశయప్రాప్తికు ఉద్యమం సాగించినా తాము, తమ అనుయాయులు, ఒక్క కమ్యూనిస్టులతో తప్ప—కలవగలవని డాక్టర్ స్వామిగారన్నారు. ప్రకాశంగారి నాయకత్వాన్ని ప్రజలందరు స్వీకరించాలంటూ ఆయన తన ప్రసంగం ముగించారు.

మద్రాసు ధనిత్వం విషయంలో ఆంధ్రులకు న్యాయం కలుగచేయాలని నెహ్రూను అభ్యర్థిస్తూ ఒక తీర్మానము, శ్రీరాములుగారి ఆశయమైన మదరాసుతో కూడిన ఆంధ్రరాష్ట్రం వచ్చేవరకు అహింసా పద్ధతులలో ఉద్యమం సాగించగలమని మరొక తీర్మానం, నెహ్రూ ప్రకటనపట్ల విరసనగా శాసనసభ్యులందరూ రాజీనామా చెయ్యాలని మరొక తీర్మానము చేశారు.

(స్వ. వి.)

కాలవిలంబన పనికిరాదు

డాక్టర్ చలపతి, సేతిచలపతి గార్ల ఉద్బోధ

విజయవాడ, డిసెంబరు 22: "ఆంధ్రరాష్ట్రం ఏర్పడే విషయానికి సంబంధించిన వివరాలను గురించిన వివాదాలతో ఆంధ్రులు కాలం వృథా చెయ్యరాదు రాజకీయ విజ్ఞతను దూరదృష్టిని ప్రదర్శించి ఆంధ్రులందరును ఏకమై తమ చిరకాల వాంఛితమైన ఆంధ్రరాష్ట్రాన్ని యీ పాండిచేరి లో వాలి అని స్వామి సీతారాం ముఖ్య అనుయాయులైన డా. చలపతి నేతి చలపతి గారు ఢిల్లీనుంచి తిరిగి వస్తూ ఈ వేళ ఇక్కడ అన్నారు. ఆంధ్రులందరు స్వామి సీతారాం నాయకత్వం స్వీకరించి, ఆయన చెప్పినట్లు న్యాయమూర్తి వాంచూ వచ్చేలోగా తమ రాష్ట్రానికి సంబంధించిన లెక్కలన్నిటినీ సేకరించి,న్యాయమూర్తి వాంఛూతో సహకరించాలని కూడా వారు ఈద్బోధించారు.

సమితిలో జపానుకు ప్రవేశం

అమెరికా ప్రతిపాదనకు సాధారణసభ ఆమోదం

ఐక్యరాజ్య సమితి, డిసెంబరు 22: సమితిలో జపానుకు ప్రవేశమివ్వాలన్న అమెరికా ప్రతిపాదనను సాధారణసభి నిన్న ఆమోదించింది సోవియట్ బృందప్రతినిధులు మాత్రం ప్రతికూలంగా ఓటు చేశాయి. మరి 6 దేశాలు ఓటుచేయలేదు.

ఈ విషయంలో సమితి తనఅభిప్రాయాన్ని తెలపడం మాత్రమే చేయగలదు. నిర్ణయం భద్రతామండలి చేయాలి మండలిలో సోవియట్ రష్యా వీటో వుపయోగిస్తుందని అనుకొంటున్నారు.

కొత్త సభ్యులకు ప్రవేశమిచ్చే విషయాన్ని ఒకకమిటీ పరిశీలనకు విడిచిపెట్టాలనీ, ఆ కమిటీ సాధారణసభి ఈపారి సమావేశానికి తమ నివేదికను అందచేయాలనీ మరొక తీర్మానాన్ని సాధారణసభి ఆమోదించింది ఈ తీర్మానాన్నికూడా సోవియట్ బృంద దేశాలు వ్యతిరేకించాయి ఈ పరిశీలనకమిటీలో తాము పాల్గొనాలమని సోవియట్ యూనియన్ జెకోస్లవేకియా, ఇండియా ప్రకటించాయి.

స్వయంపరిపాలన లేని ప్రాంతాలవారికి అవకాశం

స్వయంపరిపాలన లేని ప్రాంతాల ప్రజలతాలూకు వాస్తవ ప్రతినిధులు ధర్మకర్తృత్వమండలి వచ్చేసమావేశంలో పాల్గొనేఅవకాశం ఉండగలదనే ఆశి చెల్లడించే ఒకప్రతిపాదననుకూడా సాధారణసభి నిన్న అత్యధిక మెజారిటీతో ఆమోదించింది.

టాంగనీకాలోని పరుమేరుజాతికి ఇటీవల వారివద్దనుంచి లాక్కొబడిన భూమిని ఇచ్చి వేయాలనే ప్రతిపాదననూ, వారికి పరిహారంయివ్వాలనే ప్రతిపాదననూ కూడా సాధారణసభి నిరాకరించింది.

కాశ్మీర్ పెచర్చ వాయిదా

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 22. భద్రతామండలి కాశ్మీర్ పై చర్చను రేపటికి వాయిదా వేసింది ఇదివరకు అనుకొన్న ప్రకారం చర్చ నేడు ప్రారంభం కావలసింది.

"శ్రీరాములుగారి ప్రాయోపవేశ లక్ష్యం మద్రాసు ఉమ్మడిరాజధాని"

నెల్లూరు బహిరంగసభలో శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి వివరణ

నెల్లూరు, డిసెంబరు 22: ఆంధ్ర తమిళ రాష్ట్రాలు రెంటికి మద్రాసు రాజధానిగావుండే యేర్పాటు సాధించడానికే శ్రీ పొట్టి శ్రీరాములుగారు ప్రాయోపవేశం చేశారనీ, మద్రాసు నగరంమీద ఆంధ్రులు తమ హక్కులు వదులుకోనవసరం లేదని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు నేడిక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ బహిరంగసభిలో కట్టుబడివుండవలసిన అవసరం తమకు లేదనీ ఏ పార్టీవారు ఈ ఆశయసాధనకు ఉద్యమం సాగించినా తాము, తమ అనుయాయులు, ఒక్క కమ్యూనిస్టులతో తప్ప—కలవగలవని డాక్టర్ స్వామిగారన్నారు. ప్రకాశంగారి నాయకత్వాన్ని ప్రజలందరు స్వీకరించాలంటూ ఆయన తన ప్రసంగం ముగించారు.

మద్రాసు ధనిత్వం విషయంలో ఆంధ్రులకు న్యాయం కలుగచేయాలని నెహ్రూను అభ్యర్థిస్తూ ఒక తీర్మానము, శ్రీరాములుగారి ఆశయమైన మదరాసుతో కూడిన ఆంధ్రరాష్ట్రం వచ్చేవరకు అహింసా పద్ధతులలో ఉద్యమం సాగించగలమని మరొక తీర్మానం, నెహ్రూ ప్రకటనపట్ల విరసనగా శాసనసభ్యులందరూ రాజీనామా చెయ్యాలని మరొక తీర్మానము చేశారు.

(స్వ. వి.)

కాలవిలంబన పనికిరాదు

డాక్టర్ చలపతి, సేతిచలపతి గార్ల ఉద్బోధ

విజయవాడ, డిసెంబరు 22: "ఆంధ్రరాష్ట్రం ఏర్పడే విషయానికి సంబంధించిన వివరాలను గురించిన వివాదాలతో ఆంధ్రులు కాలం వృథా చెయ్యరాదు రాజకీయ విజ్ఞతను దూరదృష్టిని ప్రదర్శించి ఆంధ్రులందరును ఏకమై తమ చిరకాల వాంఛితమైన ఆంధ్రరాష్ట్రాన్ని యీ పాండిచేరిలో వాలి అని స్వామి సీతారాం ముఖ్య అనుయాయులైన డా. చలపతి నేతి చలపతి గారు ఢిల్లీనుంచి తిరిగి వస్తూ ఈ వేళ ఇక్కడ అన్నారు.

విజయవాడ విద్యార్థి ప్రాయోపవేశం

కాలేజీనుంచి బహిష్కరించినందున

విజయవాడ, డిసెంబరు 20: స్థానిక ఎస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. కాలేజీలో బికాం రెండవసంవత్సరపు తరగతిలో చదువుతున్న విద్యార్థి శ్రీ వి. రాధాకృష్ణగారు ఈ నెల 19 వ తేదీనుంచి కళాశాల ఆవరణలో నిరాహారదీక్ష పాటిస్తున్నారు. విద్యార్థులందరూ సదరు కళాశాల ప్రిన్సిపాల్ గారు శ్రీ రాధాకృష్ణన్ను కాలేజీనుంచి బహిష్కరించడమే యీ ప్రాయోపవేశానికి కారణమని చెప్పబడుతున్నది.

అఖిలభారత మధ్వ మతప్రచారక మహాసభ

బెంగుళూరు, డిసెంబరు 21: శ్రీ మధ్వాచార్యుని ప్రబోధాలను దేశంలో ఇతోధికంగా ప్రచారంచేసే నిమిత్తం వచ్చేనెల 4, 5, 6 తేదీలలో అఖిలభారత మధ్వ మతస్థుల సమావేశం ఉడిపిలో జరుగనలదని బెంగుళూరు శ్రీమన్ మధ్వసంఘంవారు ప్రకటిస్తున్నారు. మైసూరు రాజప్రముఖ్ యీ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపగలరు. ఈ సమావేశంలో మధ్వ మతస్థులు తదితరులు విరివిగా పాల్గొని సమావేశాన్ని జయప్రదం చెయ్యాలని అధ్యక్షులూ ఉడిపినుంచి కొంతమంది ప్రముఖులూ విజ్ఞప్తిచేస్తున్నారు.

రేడియో

బుధవారం, డిశంబర్ 24 వ తేదీ

విజయవాడ

ఉ 7 తెలుగువార్తలు 7-15 మద్రాసు (బి) వలె; 7-30 మద్రాసు వలె; 8 ఆంగ్లమున వార్తలు

మ 1 మద్రాసు (ఎ) వలె; 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగువార్తలు 4 గానసుధ (రి)

సా. 5-30 సంగీతోత్సవం (రి) 6 వాద్యసంగీతం వయొలిన్; 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం; 6-15 సంగీత శిక్షణ; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7 తెలుగువార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 కల్పలతి (రి) 7-45 మద్రాసు (బి) వలె; 8 సంగీతోత్తరము (రి) 9 ఆంగ్లమున వార్తలు 9-15 సరస్వతి రాణి (రి) 9-30 సంగీత త్రియము (రి) మద్రాసునుంచి.

మద్రాసు (ఎ)

ఉ 7 ప్రాగతం; 7-15 తమిళ ముఖవార్తలు 7-30 ఎ. కాంతివర్ధని వీణ; 8 ఆంగ్లమున వార్తలు

మ 12-30 కె. వి. వీరయ్య వయొలిన్; 1 మహిళా మండలి (తమిళం) 1-30 గీత మంజరి (రి) 1-40 హిందీలో వార్తలు 1-50 గానమంజరి (రి) 2 తమిళమున వార్తలు 2-10 మద్రాసు (బి) వలె; 4-30 పాశ్చాత్య సంగీతం (రి)

సా 5-30 సంగీతోత్సవం; 6 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-20 కల్పకం ప్రాయివాహన్ (రి) కావడించిందు కన్నక్కుడి వెంకట్రామయ్యర్; 7-15 తమిళమున వార్తలు 7-30 జంత్రపమ్మేళనం 7-45 మహామేధ్నే ట్రం (తమిళ ప్రసంగం) 8 మద్రాసు (బి) వలె 9 ఆంగ్లమున వార్తలు 9-15 క్రిస్టమస్ (ఆంగ్ల ప్రసంగం) 9-30 మద్రాసు (బి) వలె.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగువార్తలు 7-15 డి కె పట్టమ్మాళ్ (రి) 7-30 మద్రాసు (ఎ) వలె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మద్రాసు (ఎ) వలె 1 గీతిమాలిక (రి) 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 గీతిమంజరి (రి) 1-50 తెలుగువార్తలు 2 గోటువాద్యం నిలయ విద్వాంసుడు 2-15 టి. యస్. కోకిలం (గాత్రం) 4 ఎస్. వరసింహులు (గాత్రం) 4-30 మద్రాసు (ఎ) వలె.

సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె 6 20 వయొలిన్ (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగువార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 మద్రాసు (ఎ) వలె 7-45 రాష్ట్రపరిపాలన విషయాలు (ప్రసంగ) 8 సంగీతోత్సవం 9 మద్రాసు (ఎ) వలె 9-30 సంగీతోత్సవం.

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగువార్తలు 7-15 ఎస్ రామకృష్ణ అయ్యర్ (గాత్రం) 7-45 మోహన్ తారా అజీస్ క్యాథిజన్ 8 0 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు. 8-30 అబుల్ ఘనీ ఘజలే 8.40 గీత (రి) 8-50 మోహన్ తారా అజీస్ క్యాథిజన్.

మ॥ 12-30 గీత తుమ్రీ (రి) 12-50 మహారాష్ట్ర మధ్య వారు 1-0 కవాలీ (రి) 1-10 ఎస్. ఎన్. రామారావు (రి) 1-20 వేణువు (రి) 1-30 టి. సూర్యకుమారి (రి) 1-40 ఎస్. వి వసంతకోకిలం (రి) 1-50 తెలుగువార్తలు.

సా॥ 5-30 పిల్లల కార్యక్రమం 6-0 గీత (రి) 6-10 స్థానిక ప్రకటనలు 6-15 గ్రామసీమ 7-0 తెలుగువార్తలు 7-15 కాశ్మీర సాహిత్యం (సంస్కృతి ప్రసంగం) 7-30 అబ్దుల్ ఘనీ ఘజల్ 7-45 కన్నడమున వార్తలు 8-0 ఉర్దూలో వార్తలు. 8-15 మన సాహిత్యములో హేమంత ఋతువర్ణన ప్రసంగం 8-30 మోహన్ తారా అజీస్ క్యాథిజన్ (గాత్రం) 9-0 ఆంగ్లమున వార్తలు 9-15 పెంచల దాసు వైద్యనాథ భాగవతార్ 9-30 క్రీస్తు జననం (హైదరాబాదు జార్జి చర్చినుంచి ప్రార్థన రిలే.)

"రాష్ట్రనిర్మాణ వ్యవహారంపై నెహ్రూతో అన్నివిషయాలూ చర్చిస్తాను"

ప్రధానమంత్రినికలుసుకోనున్నట్లు ప్రకాశంపంతులుగారి ప్రకటన

మదరాసు, డిసెంబరు 22: "ఈనెల 28 వ తేదీన ప్రధానమంత్రి తిరువాన్కూర్ వెడుతూ ఇక్కడికి వచ్చినప్పుడు కలుసుకొని ఆంధ్రరాష్ట్ర నిర్మాణము గురించి ఆయన చేసిన ప్రకటనను గురించి చర్చించాలనుకుంటున్నాను"నని శ్రీ ప్రకాశంపంతులుగారు నిన్న జార్జిటవున్‌లో శ్రీ పాట్టి శ్రీరాములు ఉద్యమసంస్థకు ప్రారంభోత్సవం జరుపుతూ చెప్పారు

శ్రీ ప్రకాశంపంతులుగారు అంతవరకు ఉద్యమం యథాప్రకారం జరుగుతూనే వుంటుందని చెప్పి కేంద్ర కార్యాచరణసంఘం నిర్ణయించిన తక్షణ కార్యక్రమమును వెల్లడించారు.

సభకు శ్రీ పామి వెంకటాచలం చెట్టిగారు అధ్యక్షతవహించారు.

శ్రీ యర్నేని సుబ్రహ్మణ్యంగారిచే వేదఘోష శ్రీ మోపర్రుదాసుగారిచే ప్రార్థన అవంతరం వెంకటాచలంచెట్టిగారు మాట్లాడుతూ ఇల్లా అన్నారు: "శ్రీరాములు మరణించలేదు. అభిమన్యుడు పద్మవ్యూహంలో చిక్కుపడినట్లు ఆంధ్రరాష్ట్ర వ్యూహంలో చిక్కిపోయినారు. యుధిష్ఠిరుడు ప్రకాశంగారు భీముడు పాటలమూర్తి అభిమన్యుడిని భీముడు ఎత్తివెయ్యటట్లు శ్రీరాములను ఇందులో దింపారు. ధర్మం పాండవులపక్షమువుండి గెలిచినట్లే మనముకూడా గెలుస్తాం, నెహ్రూ నిర్వివాదప్రాంతాలతో రాష్ట్రం చేస్తామంటున్నాడు. మనము మదరాసును విడవమంటున్నాము. రాజాజీ మితవాదుల పద్ధతి ప్రకారం పంపిణీకి ఒప్పుకుంటున్నారు. అయితే పెద్దవానికి శ్రేష్ఠభాగము ఇవ్వటానికి బదులు చిప్ప చేతికి ఇచ్చి పొమ్మనటం అన్యాయం. వారు చెప్పినంతమాత్రమున మనము మూటముల్లెకట్టుకొని పోగూడదు. మదరాసు కాని రాష్ట్రమును రాయలసీమ వారు కూడ వద్దనోరని చెప్పాలి"అన్నారు.

ప్రకాశంగారి ప్రసంగం

తరువాత ప్రకాశంగారు మాట్లాడుతూ ఇల్లా చెప్పారు: "మనం ఇప్పుడు ఒక మహాయుద్ధ సమయంలోవున్నాం. గాంధీ గారికంటె అనేక రెట్లు ముందుకువెళ్లారు శ్రీరాములు. ఆయన పళ్ళిపోయారు. గాంధీగారికి నిజమైశిష్యుడు శ్రీరాములు లాంటి వాడు వున్నాడనే సంగతిహూడ తెలియదు. 58 రోజులు ఎట్లా ఉపవాసంచేశా డామ్రగి వుండలు ఏమున్నా తింటున్నారా అని అనుమానించిన వారు కూడ వున్నారు గాంధీ ఉపవాసం గురించి చర్చిల్ అల్లాగే నిందచేశాడు. ఆయనకు ఉపవాసం అంటే ఏమిటో తెలియదు లెండి. శ్రీరాములుగారి 58 రోజుల ఉపవాసం గురించి ఎన్నో కథలు, చర్చలు వచ్చినాయి. శ్రీరాములు ఏమికావాలన్నాడు? నెహ్రూతో నిర్వివాద ప్రాంతాలతో రాష్ట్రం ఇస్తానని అన్నట్లు పత్రికలలో వచ్చింది-అంతకు తప్ప ఎక్కువ ఏమి తెలియదు. మదరాసు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలను కలిపి ఒక రాష్ట్రంక్రింద చేయదలచుకున్నామని ఆయన పార్లమెంటులో చెప్పాడు. నిన్న పాయంకాలం పంజేవరెడ్డి వచ్చాడు. ఆయన ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు. నెహ్రూ స్పష్టంచేసిన కాంగ్రెసుక్రింద ఆయన ప్రెసిడెంటు. మూడేళ్లు గడిచిన తరువాత పారపాటు పడ్డాం మదరాసును చీఫ్ కమిషనర్ రాష్ట్రం చేయవలసిందేనని చెప్పి ఆప్రకారం కాంగ్రెసు సంఘం చేత తీర్మానం కూడా చేయించాడు. తప్పనప్పుకున్నతరువాత వాళ్ళు మీద వాకు అనురాగము ఎక్కువ అయింది. చాల సంతోషం అయింది. ఆయన ఢిల్లీ వెళ్ళేముందు పామి వెంకటాచలం చెట్టి ఇంట్లో కలుసుకున్నాం ఇంతలో శ్రీరాములు పైత్య ప్రమాదం చింది. వెంటనే పరిషత్ ఏర్పాటు చేసి తీర్మానం చేస్తే ఏమైనా బ్రతుకుతాడేమోనని అనుకున్నాను. కొనిశత్రువులు మిత్రత్రయంలో వచ్చి కేవలం విరుద్ధమైన తీర్మానం తెచ్చి సభను గల్లంతుచేసి పైకి పెచ్చు పేను సభనుండి 60 మందితో లేచి పోయారని వ్రాశారు. రామాయణం మహాభారతములలో మాయ పేరులు గురించి చెప్తారు. ఇక్కడ రామాయణం మహాభారతం ఎందుకూ పనికి రాకుండా జరిగిపోయింది. మనము బ్రతికి వుండగానే మన కళ్ల ఎగుట పే ఈ నాటకము జరిపించారు. నెహ్రూ చిక్కులో పడ్డాడు. ఒక కమ్యూనిస్టు శాయకుడు రాజాజీని అర్జునితో పోల్చాడు. ఆయన అకిమీ కాదు. ఆయన పంగతి నాకు బాగా తెలుసును. నెహ్రూ మంచివాడే. దేశానికి కష్టాలు రాకుండా తింటాలు పడుతున్నాడు. ఇక్కడ శాసనసభ ఎల్లా వుందో అక్కడ పార్లమెంటు కూడా అల్లా గవుంది. గాంధీ శిష్యులమని చెప్పకొనేవారికి వారి కార్యక్రమానికి ఏమీ సంబంధం లేదు. శ్రీరాములు ఈ సమస్య పరిష్కారం కోసం ప్రాయోపవేశం చేశాడు. ఇది గోటతోతీసి వేస్తే తేలే సమస్య. బుద్ధి వుంటే తేలిపోయే సమస్య ఇంతమంది బ్రతికి మనిషని పోగొట్టుకున్నాం.

ఇప్పుడు మీకు చెప్పదలచింది ఏమిటంటే పంజేవరెడ్డి ఇవ్వాళే ఉదయం మాట్లాడలేకపోయాడు. అక్కడ జరిగిన సంగతులు చెప్పాడు. మదరాసును వగర రాష్ట్రముగ చేయుటకు చేయవలసినకృషి చేశాడు కాని కాంగ్రెసు అన్యాయానికి ఈయన మాట అంగుతుందా? మళ్ళా కలుద్దామనుకున్నాం. ముందు కార్యక్రమమును మీతో చెప్పి చేద్దామనుకుంటున్నాను. నెహ్రూ ప్రకటన పూర్తిగ మనకు రాలేదు దాని మీదవ్యాఖ్యానాలు కూడా చేశాము

ఇవ్వాళే శ్రీరాములు ఎందుకు చనిపోయారో ఆయన సంతకముతోవున్న లేఖలను చదువుతారు.

పండిట్ నెహ్రూ 28 తేదీన మదరాసుకు త్రివేండ్రం వెడుతూ రానున్నారు. అప్పుడు నేను వారిని చూడవలెనా, చూడవచ్చునా, మాట్లాడవచ్చునా? అని అడుగుతున్నాను. ఆయన మదరాసు విషయం త్రోసివేయలేదని చెపుతున్నాను. పంజేవరెడ్డి మీకు నాకు తెలియని సంగతులు చెప్పాడు. తిరువాత స్వామి సీతారాం కూడా నాదగ్గరకు వచ్చారు. వినయక్రమమునకు పోతున్నానని చెప్పాడు. వళ్ళారకే అనుకుంటున్నాను నెహ్రూ వచ్చినప్పుడు ధార్ రిపోర్టు వుందా? అది గవర్నరు రిపోర్టేనా? ఆ రిపోర్టుకు భిన్నముగ నడిచే అవకాశంవుందా అని అడుగుదామనుకుంటున్నాను - ఆ సంగతి మీతో చెప్పి చేద్దామనుకుంటున్నాను. దాని తరువాత మనకార్యక్రమం గురించి ఆలోచించుకోవచ్చును. మనము ఇప్పుడు చేస్తున్న పనిని 28 తేదీవరకు నడుపుకుంటూ వుండవలసిందేనని అనుకుంటున్నాను. శ్రీరాములుగారు ఎల్లాంటిరాష్ట్రం కావాలనుకున్నారో శ్రీ యన్. ఆర్ గుప్తగారు మీకువారు స్వదస్తూరిలో వ్రాసిన లేఖలను చదివి వినిపిస్తారు. శ్రీరాములుగారి ప్రాణం పోవుటకు ఇక్కడవుంటే ముఖ్యమంత్రి ఇతరమంత్రులు కారణమని నెహ్రూతో నేను మాట్లాడే విషయమై మీ అభిప్రాయం చెప్పాలి. అని అన్నారు.

సభాంతమునందు ప్రకాశంగారు మాట్లాడుతూ ఇంకా ఇల్లా చెప్పారు: "నెహ్రూ 28 తేదీన ఇక్కడికి వస్తున్నారు. వారిని చూడవచ్చునా? కలిసి వారితో మాట్లాడవచ్చునా? అని అడిగినవుత్రాలు. అది నాఅంతట నేను చెప్పిందేం. నెహ్రూను అడగవలెనా అనేదే విషయం. మీ అందరి తరుపునా ఎక్కడ కనబడితే అక్కడ వారినికలిసి మాట్లాడి ఆయనజవాబు తీసుకోవలెనని అనుకుంటున్నానని చెప్పాను.

శ్రీ నీలం సంజీవరెడ్డి వచ్చి అక్కడ జరిగిన సంగతులు చెప్పాడు. శ్రీ పాట్టి శ్రీరాములు చావుతో ఇది పూర్తిమైన చరిత్ర అయింది. రాష్ట్ర వ్యవహారము కేవలం రాజకీయ వ్యవహారమే కాదు. ధర్మము న్యాయముతో కూడుకొనిన సమస్య సిద్ధాంతము అయింది. ఇవ్వాళే పంజేవరెడ్డి నాట్లాడినతరువాత పాయంత్రం చెప్పానని చెప్పాను. అక్కడ ఢిల్లీలో జరిగిన సంగతులు మీకు నాకు తెలియనివి వున్నాయి. పండిట్ నెహ్రూ ప్రకటనను చూసి మనమంతా ఓడిపోయామని అనుకొనేవారున్నారు. ఆయన ఇక్కడ 2, 3 గంటవుంటాడు. ఆయనను కలుసుకొని మాట్లాడడానికి మీరందరు కూడ అవకాశం ఇస్తారని నమ్ముతున్నాను అని అన్నారు.

(అవశ్యం చెళ్ళవలసిందేనని సభ్యులు అన్నారు)

పండిట్ నెహ్రూ ప్రకటన చేసినప్పటికీకూడ, మదరాసు వ్యవహారంపై జవాబు ఇవ్వకుండా వున్నప్పటికీ కొన్ని సంగతులు జరిగాయని ఇవ్వాళ కొంతమంది మాట్లాడుకోవటము విన్నాను. నెహ్రూ వచ్చేలోగ జిల్లాలోని మనవాళ్లంతా కలుసుకొని పరిషత్ లు జరిపి ఏమిచేయాలో చెప్తాను. ఢిల్లీలో నెహ్రూ కాబినేటు ఒకటి వుంది. అందులో మనుష్యులనే వాళ్లు కొందరు వున్నారు. వాళ్లందరు కలిసికదా పనిచేసేది? వాళ్లదగ్గర జరిగిన మాటలలో కొంతసంగతి జరిగిందని విన్నాను.

మదరాసులోవుంటే హైకోర్టు మదరాసులోనే వుండవలెనని ఒకటి. మదరాసులోవుంటే గవర్నరు కూడా ఒక్కరే వుండాలనేది ఒకటి. ఇంకా కొన్ని సంగతులు మంత్రివర్గము తీర్మానించినట్లు వా కెవినిబడింది. పండిట్ నెహ్రూను అతని చిన్నతనమునుండి ఎరుగుదున్నాను, అతనిని కలుసుకొని ధార్ కమిటీ వుందా లేదా? దానిప్రకారం చేయదలచుకున్నారా లేదా అని తెలుసుకున్నతరువాత మన కార్యక్రమమును నిర్ణయించుకోవచ్చును. అందుకు మీకు ఆక్షేపణ లేదనుకుంటాను. 28 తారీఖులోగ కార్యక్రమం జరుగుతూ వుంటుందన్నారు.

జిల్లాసంఘాల నియామకం

తరువాత శ్రీ భాగవతుల లక్ష్మీనారాయణగారు కేంద్రకార్యాచరణ సంఘంవారు నిర్ణయించిన తక్షణ కార్యక్రమమును విశదపర్చారు. ఈ క్రిందివారిని కేంద్రకార్యాచరణ సంఘం ఆయా జిల్లాలకు కార్యాచరణ సంఘములుగ నియమించింది.

శ్రీకాకుళం: పి. సీతారామయ్య, ఆరి గంగయ్య; విశాఖపట్నం: కె నెట్టి విశ్వనాథం, కె ఎస్. శాస్త్రి, తూర్పుగోదావరి: పడింపల్లి రామభద్రరాజు, మద్దూరు అన్నపూర్ణయ్య; పశ్చిమగోదావరి: బి. సుబ్బరాజు, గోకరాజు శ్రీరామరాజు; కృష్ణా: కె నెట్టి చలపతిరావు, వి. రామకోటేశ్వరరావు; గుంటూరు: యన్. వెంకటరావు, వి యస్. సుందరరావు; నెల్లూరు. బి. రామకృష్ణారెడ్డి, బి. పాపిరెడ్డి; కడప. వై. ఆదినారాయణరెడ్డి, వి. బి ఎస్ రాఘవాచారి, అనంతపురం: వై. శేషగిరిరావు, కే. వి. శ్రీనివాస రెడ్డి కర్నూలు: ఎస్. నాగప్ప, ఎస్ మల్లికార్జునప్ప, చిత్తూరు: ఆర్. వెంకటరెడ్డి, బళ్ళారి, మదరాసులకు కమిటీలుతరువాత ప్రకటించబడుతాయి కేంద్ర కార్యాచరణ సంఘ సభ్యులు ఉద్యోగరీత్యా జిల్లా సంఘంలో సభ్యులుగ వుంటారు. తాలూకా, పట్టణ కమిటీలను జిల్లా సంఘాలు ఏర్పాటు చేయాలి తక్షణ కార్యక్రమము ఏమన.-

(1) ప్రధానమంత్రి చేసిన ప్రకటన ఆంధ్ర ప్రజానీకమునకు వ్యతిరేకముగ వుంది కనుక ఇప్పుడు తమకు శాసనసభా సభ్యులు తమ పదవికి రాజీనామా ఇవ్వాలి (2) డిసెంబరు 28 తేదీన శ్రీరాములు స్మారక దినముగ పరిగణించాలి. ఆ రోజున ఊరేగింపులు సభలు జరిపి శ్రీరాములుగారి ఉద్దేశ్యములను ప్రజలకు విశదపర్చాలి (3) ఎక్కడెక్కడ 144 కమల్లోవుందో అక్కడ 28 తేదీన దేశమునంతా భిక్షకరించాలి (4) జిల్లా కమిటీలు వారి ఖర్చుల నిమిత్తం నిధినసూలు చేయాలి (5) ప్రజాహిత సంస్థలు అన్నీ తీర్మానములు చేసి అధికార్లకు పంపాలి (6) శ్రీ ప్రకాశంగారు నాయకులు, జిల్లాల్లో పర్యటించి ఈ కార్యక్రమమును ప్రజలలో పచ్చి చెప్పటానికి చర్య తీసుకోవాలి

శ్రీ పాంబమూర్తిగారు మాట్లాడుతూ నిన్న రాత్రి 9 గంటలనుండి 12 వరకు శ్రీరాములుగారు స్వదస్తూరిలో వ్రాసిన పుత్తరాలను వరసీహరుస్తూ చదువటం నేను వినటం వ్యాఖ్యానం చెప్పటం చేసి పత్రికలకు విడుదలచేశాము. ఒక పత్రికలో ప్రచురించబడింది. మిగిలిన వారికి కూడ పంపెదము. సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణము, మదరాసుదానికి రాజధాని, మదరాసు నగరము పరిసర ప్రాంతాలను కమిషనర్ రాష్ట్రముగ ఏర్పాటుచేయటం—ఈ మూడు లక్ష్యములను ప్రతి నోటీసులో పేర్కొనుట లక్ష్మీనారాయణగారికి ఆయన మొదటి పుత్తరం వ్రాశాడు. వారు దాని నివాకు చూపించారు అని అన్నారు.

శ్రీ యన్. ఆర్. గుప్త శ్రీరాములుగారికి స్వామి సీతారాం, లక్ష్మీనారాయణగార్లకు జరిగిన పుత్తరప్రత్యుత్తరములను సభికులకు చదివి వినిపించారు.

పుత్తరములన్నీ చదివారు. వారి పుద్దేశ్యము విషయమై ఎవ్వరికీ సందేహం వుండ వనవసరంలేదని శ్రీ పాంబమూర్తిగారనన్నారు.

శ్రీరాములుగారి ప్రాయోపవేశంతో సన్నిహిత సంబంధంవున్న శ్రీ యర్నేని సుబ్రహ్మణ్యంగారు మాట్లాడుతూ శ్రీరాములుగారు మదరాసుకొరకు ఉపవాసంచేసినట్లు అర్థమౌతోందని అన్నారు. శ్రీరాములుగారు ఉపవాసం ప్రారంభించేముందు ముఖ్యదినపత్రికల సంపాదకులను మా కనుచూచాము. వారికి ఇంతా తెలుసును. ఆయన ఒకరిప్రేరణతో పనిచేసేనని కాదు. శ్రీరాములు ఆహుతి అయిపోయారు. ఇక మీకర్తవ్యం నిర్ణయించుకోండి. మదరాసు ప్రత్యేక రాష్ట్రం చేసుకుంటేగాని మదరాసు పౌరుల కర్తవ్యం నెరవేరదనిఅన్నారు.

శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావుగారిచే కాంధుతో సభముగిసింది

శ్రీ బండారు సత్యనారాయణగారి నిర్యాణానికి సంతాపం

భీమవరం, డిశంబరు 20: లోగడ భీమవరం తాలూకా మేజస్ట్రేటుగాను, తణుకు అడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటుగాను, ప్రస్తుతం నిడదవోలు ఎస్టేటు మేనేజరుగా పనిచేస్తూ శ్రీ బండారు సత్యనారాయణగారు అకస్మాత్తుగా ఈనెల 14 వ తేదీన బరణించినందుకు స్థానిక బ్యాంకు వారు దుఃఖసంఘంవారు ఈ 15 వ తేదీన తమ సంతాపం తెలియచేస్తూ తీర్మానం చేశారు. (స్వ. వి.)

శ్రీ పురిపండా అప్పలస్వామిగారి సన్మానం

మహాభారతాన్ని వ్యావహారికాంధ్రభాషలో వ్రాయనుపక్రమించిన ప్రసిద్ధకవి

విశాఖపట్టణము, డిసెంబరు 20: మహాభారతమును వ్యవహారికాంధ్రభాషలో వ్రాయ సంకల్పించుకుని, విరాటోద్యోగపర్వములు వ్రాసి ప్రచురించిన శ్రీ పురిపండా అప్పలస్వామిగారి పంకల్పానికి దోహదమిచ్చి ప్రోత్సహించడానికిగాను, విశాఖ రచయితల సంఘంవారు అప్పలస్వామిగారిని స్థానికటౌన్ హాలులో ఈ నెల 14 వ తేదీని సన్మానించారు. సన్మాన సభకు శ్రీ అబ్బూరి రామకృష్ణరావుగారు అధ్యక్షతవహించారు. సభకు పదిహేనువందలకు పైగా స్త్రీ పురుషులు హాజరైనారు.

ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారు, సభికులకూ, పండితులకూ, ఆహ్వానము చెప్పతూపూర్వం మహారాజులు కవితినూ, కవులనూ పోషించి పర్కరించేవారు. ఇప్పుడు ఆ మహారాజులు లేరు. ప్రజలే ఆస్థానములు చేస్తూన్నారన్నారు.

శ్రీ అప్పల స్వామిగారికి, కాళ్ళకూరులువా ధోవతులూ బహుకరించారు. స్నేహితులు తమకు తోచినట్టుగా బహుమతులు అర్పించారు. అప్పలస్వామిగారు తమ రచనపక్షన చేశారు. తమ కృతజ్ఞత వెలిబుచ్చుతూ ఇలా అన్నారు:

"వ్యవహారికాంధ్ర మహాభారతం అవతరణకి ముఖ్యకారకులు నా ఆప్తమిత్రులు శ్రీ భిరుసుమంతి సింహాచలంగారు. సారథి, పచివుడూ, సఖుడూ, బాంధవుడున్నూ వాకీయన. ఈయన సహకారమే లేకపోతే ఇంతలో చెలుసుమూసేదికాదేది" పండితులు చేదపత్రం చేసి శ్రీ అప్పలస్వామిగారికి అక్షతలిచ్చారు. (స్వ వి.)

గ్రామాలలో బాలభటోద్యమావశ్యకత

శ్రీకాకుళం, డిసెంబరు 21: ప్రతి గ్రామంలో బాలభటోద్యమం ప్రజలలో బాగా వ్యాపింపడానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చెయ్యాలి. స్థానిక గవర్నమెంటు హైస్కూలులో జరిగిన సభలో భారతి బాలభట సంఘం అసిస్టెంట్ స్టేట్ కమిషనరు శ్రీ కేణుకొప్ప పాడ్ గారు ఉద్బోధించారు.

కదిరితాలూకా ఖామనివారణకు రు 75 వేలు గ్రాంటు

అనంతపురం, డిసెంబర్ 15. కదిరి తాలూకాలో ఖామనివారణకు గాను జిల్లాబోర్డుకు ప్రభుత్వం 75 వేల రూపాయలు గ్రాంటును యిచ్చివట్టు తెలుస్తోంది. కంజికేంద్రాలలో కంజి పోసేందుకు స్త్రీలను జీతంపై నియమించవలసిందని ప్రభుత్వం అధికారులను కోరిపట్టుకూడ తెలుస్తోంది స్వ వి.

దొంగలబెడద

సుమారు 1,000 రూపాయలఅపహరణ

కొత్తగూడెం, డిసెంబరు 20: ఈ నెల 14వ తేదీరాత్రి ఈవూళ్ళోని శ్రీ ఎమ్. కంకరాజుగారింట్లో చోరీ జరిగింది. సుమారు వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాభరణాలు అపహరించబడినవి. అదేరాత్రి మరి పాలుగు ఇండ్లల్లోకూడా చోరీ ప్రయత్నాలు జరిగినవి కాని ఫలించలేదని తెలుస్తున్నవి. మరొకరింట్లో ఇత్తడి సామాగ్రి తస్కరించబడినట్లు తెలుస్తున్నది. రామవరం ప్రాంతంలో యిదేవిధంగా ఇంతకు పూర్వం అయిదు చోరీలు జరిగిన వార్తలు వస్తున్నవి. పోలీసువారు ఈ చోరీల విషయమై దర్యాప్తు జరుపుతున్నారు (స్వ. వి.)

కొత్తగూడెంలో కారుప్రమాదం

కొత్తగూడెంలో ఈనెల 15 వ తేదీ ఉదయం స్టేషనురోడ్డుమీద జరిగిన మోటారుకారు ప్రమాదం ఫలితంగా పండ్లు బాలికకు తీవ్రంగా గాయాలు తగిలినవి. ఆ బాలికను వెంటనే కాలరీస్ చెందిన ఆస్పత్రిలో చేర్పించారు

'కోతిపని' రెండేండ్ల పసిపాప దుర్మరణం

కలకత్తా, డిసెంబరు 21: రెండేండ్ల పసికూన కోతిచేతుల్లో దారుణదుర్మరణానికి పాలైన ఘోరవార్త నిన్నటి దినం ఇక్కడికి బహుదూరంలోవున్న దక్షిణేశ్వరంనుంచి వచ్చింది.

ఒకానొక కూలి డిపెట్టు మీద విశ్రాంతిగా కూర్చొనియుండిన ఒక పెద్ద పల్లముతి కోతి చేతుల్లో ఒక పసిబిడ్డవుండడం ఎవరో యాదాలాపంగా గమనించారు వెంటనే ఆ వూరి జనమంతా ఆ చెట్టుకిందికి గుంపులు గుంపులుగా చేరుకొని పెద్దగా అరుస్తు కేకలు వేస్తు గోలచేశారు. ఈ గోలకు భయపడిపోయి ఆ కోతికాస్తా దభీమని ఇంకొక చెట్టుమీదికి దూకింది. అలా అవసరంగా దూకడంలో దాని చేతులలోని పసిబిడ్డ పట్టుతప్పి కిందికిజారిపడి తక్షణమేనిలువునా పోయింది.

హైదరాబాదు ఆంధ్రమహిళల ఆంధ్రదేశ పర్యటన

హైదరాబాదు, డిసెంబరు 20:— హైదరాబాదులోని ఆంధ్రమహిళా సభకు ఒక తరిగిభిక్షం నిర్మించే విషయంలో విరాళాలు పోగుచేయుటకై హైదరాబాదు రాష్ట్ర ఆంధ్రమహిళా సభ కార్యకర్తలు కొందరు వచ్చేనెలలో ఆంధ్ర దేశ పర్యటన చేయతలపెట్టారు.

రేపల్లెలో దొంగిమ్మా

35 మంది అరెస్టు

రేపల్లె, డిశంబరు 20: రేపల్లెలోని భావన్నరుషి దేవాలయం విషయమై వచ్చిన వివాదం కారణంగా చేపట్ట పారిశ్రామికులలో రెండు మూలాలకు చెందిన వారిమధ్య ఈనెల 16 వ తేదీన జరిగిన కొట్లాట ఫలితంగా స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జనాబ్ అబ్దుల్ ఖాదరుగారు అదేరోజున 35 మందిని అరెస్టుచేశారు. కొట్లాటలలో కొంత మందికి కొద్దిపాటి గాయాలు తగిలినవి. ఈదొంగిమ్మా విషయమై ఇంకా దర్యాప్తు జరుగుతున్నది. (స్వ. వి)

పరారీలోవున్న వ్యక్తి అరెస్టు

బందరు, డిశంబరు 19: కృష్ణాజిల్లాలో దొంగతనాలకు పేరుపడి కొన్ని కేసులలో పోలీసువారికి కావలసివున్న ఆకిశెట్టి రంగారావు అనే చాపరాల రంగారావును నిన్న రాత్రి పోలీసువారు అరెస్టు చేసి రిమాండులో వుంచారు. స్వ. వి.

పెప్సూ కాంగ్రెస్ పార్టీనుంచి మరొక సభ్యుని రాజీనామా

పాటియాలా, డిసెంబరు 21. హరనామ్‌సింగ్ అనే మరొక సభ్యుడు పెప్సూ ఎసెంబ్లీ కాంగ్రెసుపార్టీనుంచి రాజీనామా యిచ్చి మంత్రివర్గ పక్షమయిన యూనైటెడ్ ఫ్రంటులో చేరాడు. పెప్సూ కాంగ్రెసు నాయకుల అంతఃకలహాలు, స్వార్థపరత్వము ప్రజలకు సేవచేయ జాలక పోవడము తినకు ఆశాభంగం కలిగించడంవల్ల రాజీనామా యిస్తున్నట్లు చిరకాలంగా కాంగ్రెసు సేవకుడూ పున్న హరినామ్ సింగ్ ప్రకటిస్తున్నాడు. యూనైటెడ్ ఫ్రంట్ కార్యక్రమము ప్రజల విశ్వాసానికి పాత్రమైనదని అంటున్నాడు. ఇటవలనే ఇందర్ సింగ్ అను సభ్యుడు కాంగ్రెసు నుండి రాజీనామా యిచ్చి వుండెను. ఆతడు నిన్న పేడిప్యూటీ మంత్రి పదవి స్వీకరించాడు.

ఇప్పుడు యునైటెడ్ ఫ్రంటులో 30 మంది, కాంగ్రెసులో 24 మంది, కమ్యూనిస్టుపార్టీలో ముగ్గురు వున్నారు.

మంత్రి వర్గంపై ప్రతిపాదించ దలచిన విశ్వాస రాహిత్య తీర్మానాన్ని ఉపసంహరించుకొన కాంగ్రెసు పార్టీ నిశ్చయించిందని తెలుస్తున్నది. కాంగ్రెసుపార్టీ సభ కర్నాల్ రఘుబీరసింగ్ నాయకత్వమున సేసు సమావేశమైంది. రేపు అవలంభించాల్సిన కార్యప్రణాళికపై ఆసంపూర్తి అయినచర్చ జరిగింది. రేపు తిరిగి సభ జరుగుతుంది. విశ్వాస రాహిత్య తీర్మానాన్ని వెనుకకు తీసుకోవడానికి తమకు తగినబలం వున్నదని యునైటెడ్ ఫ్రంట్ వర్గాలు తెలిపారు తమ వైఖరిని నిర్ణయించుకోడానికి కమ్యూనిస్టుపార్టీ సభ్యులు రేపు సమావేశమవుతారు.

చ

ఈ స్ట్రైన్ రైల్వే.

క్లెయిమ్సు సెక్షనును గార్డక్రీచ్ ఆఫీసునుండి కోయిల్ ఘాటుకు మార్పు.

ఇదివరలో బి. యన్. రైల్వేలో వుంటూండిన నాగపూరు, చక్రధరపూరు, కుర్దారోడ్డు కమర్షియల్ జిల్లాలలోని స్టేషనులకు సంబంధించిన నష్ట పరిహారం క్లెయిములు పరిష్కరించుచుండిన క్లెయిమ్సు ఆఫీసులోని ఒక భాగము హాట్ నం. 19, గార్డక్రీచ్ కిద్దర్ పూరునుండి చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు ఆఫీసు, శ కోయిల్ ఘాట్ వీధి, కలకత్తాకు మార్చు చేయబడినది.

కాబట్టి దిగువ వివరించిన ప్రకారం ఆయా అధికారులకు తమ కాంపెన్సేషన్ క్లెయిములు ఉత్తరాలు పంపవలసినదని ప్రజలను కోరడమైనది.

1. చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, నెం 8 కోయిల్ ఘాటువీధి, కలకత్తా:- లోగడ బి.యన్. రైల్వేలో చేరి యుంటూండిన నాగపూరు, చక్రధరపూరు, కుర్దారోడ్డు జిల్లాలలోని స్టేషనులకు బుక్కు కాబడిన కన్సైన్మెంటుల తాలూకు నష్టపరిహారం క్లెయిములకు వ్రాయవలెను.

2. చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, నెం. 1 రాయల్ ఎక్సుచేంజి ప్లేస్, కలకత్తా:- పైన తెలిపిన స్టేషనులు నాక్, లోగడ బి. యన్. రైల్వేలో చేరియుండిన ఇతర రైల్వే స్టేషనులకు బుక్కు కాబడిన కన్సైన్మెంటుల సంబంధించిన నష్ట పరిహారం క్లెయిములకు వ్రాయవలెను.

చీఫ్ కమర్షియల్,
సూపరింటెండెంటు.

మదరాసు రేసులు
1952-53
డిసెంబరు సమావేశము
బుధవారము - 24 డిశంబరు 1952
ఆదివారము - 28 డిశంబరు 1952
"స్టూవర్డ్సు కప్పు"

సర్వశ్రేష్ఠమైన
దానినే కోరండి
EVEREADY
TRADE MARK
నవ వికసిత పుష్పం వలె
తాజాగా, మనోహరంగా ఉండండి...
హమాం క్రొత్త సువాసన కలది...మరియు ఎక్కువ కాలం మన్నుకూడా!
హమాం
టాయిలెట్ సబ్బును వాడుడు
ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్
తాతా తయారు

ఇండోచైనా యుద్ధంలో వియత్‌మిన్ల పైచెయ్యి

ఆరవ వార్షికోత్సవంలో హోచిమిన్ ఉద్బోధ

లండన్, డిసెంబరు 19 ఇండోచైనా యుద్ధములో వియత్ మిన్ సేనలది పైచేయిగా వున్నదని వియత్ మిన్ ధాటికి తాళజాలక ఫ్రెంచి సేనలు కొన్ని కేంద్రాలలో ఒదిగివుండి, ఆత్మరక్షణ తత్పరులై వున్నవని వియత్ మిన్ నాయకుడు హో-చీ-మిన్ నేడు ప్రకటించినట్లు సవరైనా వార్తా సంఘం బ్రాడ్ కాస్టు వార్తపంపింది.

ఇండో-చైనా యుద్ధ 6వ వార్షిక సందర్భమున వియత్ మిన్ ప్రజలకు ఒక సందేశమిస్తూ హోచీమిన్ యిలా అన్నాడు: 'పోదరులారా! పోరియట్ యూనియన్, చైనా, ఇతర కమ్యూనిస్టు దేశాలు మా పాటికి బలపడుతున్నవి మా పాటికి సౌభాగ్య వర్ధితమవుతున్నది. ఆరేండ్ల పోరాటం తరువాతి పరిస్థితి యిది. (1) ఒక పెద్ద ఫ్రెంచి యూనియన్ సేన ఒక ముఖ్య కేంద్రము, విమానాశ్రయము అయిన నావామను రక్షిస్తున్నది ఇండో-చైనా వాయవ్యదిక్కున వున్న తాయ్ పరగణాలో 34 వేల మైళ్లు వియత్ మిన్ సేనలు పుంగోగమించిన తరువాతి ఫ్రెంచిసేనలు అక్కడికి నెట్టివేయబడినవి. (2) టాంకింగ్ డెల్టాలో వియత్ మిన్ సేనల దాడిని ప్రతిఘటించడానికి ఫ్రెంచి సైన్యాలు సిద్ధంగావున్నవి. (3) ఇదివరకు లోస్‌లో వియత్ మిన్ సేనలు యెక్కువగా యుద్ధకలాపాలను సాగించలేదు. ఇప్పుడు అక్కడ వైట్ మిన్ సేనలదాడి కొనసాగించి సేనలు కనిపెట్టుకొని వున్నారు. అంతటా మనం దాడిచేసే వారంగాను, వారు ఆత్మరక్షణ చేసుకునేవారుగాను వున్నారు."

చైనా - సింహళ వాణిజ్య ఒప్పందం

పెకింగ్‌లో 18 న సంతకాలు

హాంకాంగ్, డిసెంబర్ 20, సింహళం, సవరైనా లు ఈనెల 18 వ తేదీన 5 సం॥ ల అమలుజరిగేట్లుగ ఒకవాణిజ్య ఒప్పందాన్ని చేసుకున్నవని పెకింగ్ రేడియో నేడు ప్రకటించింది. సంతకాలు పెకింగ్‌లో జరిగినవి.

దీని ననుసరించి చైనా ఏడాదికి రెండున్నరలక్షలటన్నుల బియ్యాన్ని టన్ను 1£ 56 పౌన్లచొప్పున (సుమారు 747 రూ) సప్లయిచేస్తుంది. దీనికి బదులుగా సింహళం ఎడాదికి 50 వేల టన్నులరబ్బరును సప్లయిచేస్తుంది: చైనా సింహళ రబ్బరుకు చాలా పెద్దధర పెడుతున్నట్టు తెలుస్తున్నది.

కృష్ణాజిల్లాలో చౌకడిపోలు ఎత్తివేసే సూచనలు

బందరు, డిసెంబర్ 20. కృష్ణాజిల్లాలోని డెల్టా ప్రాంతాలలో వరి కోతలు ప్రారంభం కావడం చేతను, పాటక జనానికి కూలిగా ధాన్యం లభించగలవు కనుకను పల్లెలలో ధాన్యం విరి విగా లభించే అవకాశాలు ఏర్పడినవి గనుకను, ఈనెల 15 తేదీ నుంచి ఈ జిల్లాలోని పల్లెలలో చౌకడిపోలను ఎత్తివేయగలరని తెలుస్తున్నది. అయితే బందరు పట్టణం లో క్రొత్త ధాన్యం పుష్కలంగా రావడానికి ఇంకా కొంతకాలం పడుతుంది. కనుక బందరు పట్టణంలో మాత్రం కొంతకాలం పాటు చౌకడిపోలు నడుపబడగలవట.

హిందు వివాహాల విడాకుల బిల్లు

ప్రజాభిప్రాయ సేకరణ: స్టేట్స్‌కౌన్సిల్ తీర్మానం

న్యూఢిల్లీ, డిశంబరు 20. హిందూ వివాహం విడబంధాల బిల్లును ప్రజాభిప్రాయం తెలుసుకొనే నిమిత్తం ప్రచారంలో పెట్టడానికి రాష్ట్ర సభవారు నేడు ఆమోదించారు. 1953 మార్చి 1 నాటికల్లా ఇది పూర్తి కావాలని గూడా సభివారు నిర్ణయించారు.

ఈబిల్లు, స్పెషల్ వివాహాల బిల్లు పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో చర్చకు వస్తాయి. అప్పుడు ప్రభుత్వం వీటిని సెలెక్టు కమిటికి పంపిస్తుంది అని న్యాయమంత్రి నేడు ప్రకటించారు.

నేడుఈబిల్లునుగూర్చి రాష్ట్రసభలో నాల్గు గంటలకు పైగా చర్చ జరిగింది. చర్చలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రామారావు, బిల్లును బలపరిచే వారిలో కొంతమంది అడ్డు పెట్టడం చూస్తూవుంటే, ప్రతిపక్షం సహాయం లేనిదే బిల్లు ఆమోదం పొందడమో వసిపిస్తున్నదని అన్నారు. ప్రతిపక్షంవారు బిల్లును తప్పకుండా బలపరుస్తారని ఆ పక్షాల తరఫున శ్రీ సి. జి. కె. రెడ్డి వంటనే ప్రకటించారు.

ఇవ్వాళ్ల చర్చలో పాల్గొన్నవారిలో చాలామంది బిల్లును సమర్థించారు. బిల్లు ఇంతకన్నా తీవ్రంగా వుంటే ఇంకా బాగుండేదని గూడా కొందరు అన్నారు. శ్రీ దేవీ ప్రసాద్ ఘోష్ బిల్లును విమర్శించారు. యీయన జనసంఘ్ తాలూకుమనిషి. ఈయన వివాహం పవిత్రమైనదని, విడాకులు హిందూధర్మవిరుద్ధమైనదని వాదించారు.

చర్చలో ఒక పట్టున సెహ్రూగారు లేచి, ఇతర సభ్యులు కొన్ని సూచనలు చేశారు. సెలెక్టుకమిటీవారు తేయాకుతోటల పనివారి క్షేమమును, చిన్నదేశీయ ఉత్పత్తిదార్ల క్షేమమును కనిపెట్టి వుండాలని ఒకసభ్యుడు కోరాడు. తేయాకు పరిశ్రమను గూర్చి విచారించడానికి ఒక కమిషన్ను ఏర్పరచాలని మరొక సభ్యుడు సూచించాడు, ఎసమతులు హెచ్చించడానికి గాను ఎసమతి పన్నును రద్దుచెయ్యాలని ఇంకొక సభ్యుడు సూచించాడు. తేయాకు పరిశ్రమ విస్తరణకు ప్రచారంచేసే నిమిత్తం ఒక స్థాయిసంఘాన్ని యేర్పరచాలని మరొక సభ్యుడు కోరాడు అన్ని సూచనలను సెలెక్టుకమిటీవారు విచారిస్తారని వాణిజ్యసభ్యుడు శ్రీ కర్మర్ కర్ హామీ యిచ్చినమీదట సభవారు ప్రతిపాదనమును ఆమోదించారు. సభ సమాప్తమైంది.

అపహృత స్త్రీజన సముద్ధరణ చట్టం

ప్రజాసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 20: అపహృత జనసముద్ధరణబిల్లును (సవరణ) ప్రజాసభవారు నేడు ఆమోదించారు. ఈ బిల్లును స్టేటుకౌన్సిల్ వారు యిదివరకే ఆమోదించివుండిరి. అపహృత జన సముద్ధరణ శాసనకాలం 1952 సం॥ అక్టోబరు 31 తేదీన అంతమవుతూ వుండడంవల్ల దానిని 1954 సం॥ ఫిబ్రవరీ వరకు పొడిగించే ఆర్డినెన్సు అన్యాయులు జారీచేసివుండిరి. ఈ ఆర్డినెన్సు చట్టంగా చేయడమే ఈ బిల్లు ఉద్దేశ్యము ఈ చట్టం పర్తించే రాష్ట్రాలనుంచి చట్టం తర్తించని రాష్ట్రాలకు తీసుకొనిపోబడిన అపహృత జనమును ఉద్ధరించే అధికారం ఈ చట్టంద్వారా అపహృతజనమును పెండికికనుగొంటున్న ఉద్యోగీయులకు లభిస్తుంది.

వైదేశికశాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఎ. కె. చందా గారు బిల్లును ప్రతిపాదిస్తూ చట్టంకాలం పొడిగించాల్సినందుకు మూడు కారణాలు తెలిపారు. అభాగ్యులయిన కారుణ్యం చూపడం అవసరమవడంవల్లను, ఇండియాలోను, పాకిస్థానులోనుకూడా చాలా మంది అపహృతులు ఉన్నారని ప్రభుత్వానికి తెలియడంవల్లను, అపహృతజనమునూ వెదికి కనుగొని, వారిని స్వజనంవద్దకు పంపేపని పూర్తిచేయాలని ఇండియా పాకిస్థానులు తప్పందం చేసుకొనివుండడం వల్లను ఈ చట్టం కాలం పొడిగించడం అవసరమని చాందాగారు అన్నారు.

బిల్లును ప్రజాభిప్రాయానికి కంపాలని డా॥ పాండే కోరారు. శ్రీమతి రేణు చక్రవర్తి (ప. బెంగాలు-కమ్యూనిస్టు) బిల్లును సమర్థించారు. అపహృత జనోద్ధరణ సిబ్బంది తమ విధిని సరిగా నిర్వర్తించలేదని సర్దార్ హుకుం సింగ్ అన్నారు.

ప్రధాని నెహ్రూ జోక్యం కలిగించుకుని బిల్లును పార్టీ రాజకీయాలకు అతీతంగా వుంచాలని కోరుతూ ఇలా అన్నారు: పాకిస్థానమునుండి రాగోరుతున్న ప్రతి అపహృతస్త్రీని యిక్కడికి తీసుకొనిరావడం మన కర్తవ్యము. ఉభయప్రభుత్వాల సహకారంవల్లనే యిది సాధ్యమవుతుంది. మనసేన పాకిస్థానుకువెళ్లడం సాధ్యంకాదు. పాకిస్థానుసేన మనదేశం రావడానికి మనం అంగీకరించము. మానవకారుణ్య భావమున ఈ బిల్లును సభవారు ఆమోదిస్తారని ఆశిస్తున్నాను. ఇంకా కొంతమంది సభ్యులు మాట్లాడినతరువాత సభవారు బిల్లును ఆమోదించారు

పార్టీ ఫిరాయించిన హైద్రాబాదు కాంగ్రెసు యం. యల్ ఏ. లు.

సికిందరాబాదు, డిసెంబరు 20: నిన్నటిదినం హైదరాబాదు శాసన సభలో పార్టీ ఫిరాయించి, విశ్వాస రాహిత్య తీర్మానానికి అనుకూలంగా వోటుచేసిన ముగ్గురు కాంగ్రెసు వారి జన సభ్యులు సోషలిస్టు, పెజంట్స్ అండ్ వర్కర్స్ స్వతంత్రుల పక్షమైన యునైటెడ్ పీపిల్సు పార్టీలో చేరడానికి నిశ్చయించుకొన్నట్లు తెలుస్తున్నది.

తేయాకు పరిశ్రమ కంట్రోలు బిల్లు

సెలెక్టుకమిటికి పంప ప్రజాసభ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 20. తేయాకు బిల్లును సెలెక్టుకమిటీ విచారణకు పంపాలనే ప్రతిపాదనమును నేడు ప్రజాసభవారు ఆమోదించారు. తేయాకు పరిశ్రమ కంట్రోలుకు బిల్లులో యేర్పాటు కలదు. భారత ప్రభుత్వానికి యిట్టి కంట్రోలు వుండడానికిగాను 'తేయాకు' బోర్డును యేర్పరచ దలుస్తున్నారు. భారతదేశమునుండి ఎగుమతి అయ్యే తేయాకుపై కస్టమ్సుపన్ను విధించాలని గూడా బిల్లు సంకల్పిస్తున్నది.

బిల్లును ప్రతిపాదిస్తూ శ్రీ కృష్ణదూబారిగారు ఇలా అన్నారు: తేయాకు పట్ల అభిమానం కలిగించేందుకు దేశంలోను, విదేశాల్లోను జరుగుతున్న ప్రచారం ప్రభుత్వానికి సంతృప్తి కలిగించలేదు. తేయాకుబోర్డు దేశీయ అమ్మకాల కంట్రోలు స్వీకరించేటందుకు బిల్లులో యేర్పాటులేదు. ఈ విషయాన్ని సెలెక్టుకమిటీ విచారణకు పదలవచ్చును ఈబోర్డు ప్రచారం బాగా జరిగిస్తుందని ఆశిస్తున్నాను. కొన్ని తేయాకు తోటలను పరిశ్రమ నిర్వహించడంలేదు అట్టి వానిని స్వీకరించడానికి బిలులో యేర్పాటులు వుండాలని సూచనలు వచ్చాయి. అవసరమైతే ఇట్టి స్వీకరణకై సెలెక్టుకమిటీ యేర్పాటు చేయవచ్చు."

చర్చ సమయంలో సభ్యులు కొన్ని సూచనలు చేశారు. సెలెక్టుకమిటీవారు తేయాకుతోటల పనివారి క్షేమమును, చిన్నదేశీయ ఉత్పత్తిదార్ల క్షేమమును కనిపెట్టి వుండాలని ఒకసభ్యుడు కోరాడు. తేయాకు పరిశ్రమను గూర్చి విచారించడానికి ఒక కమిషన్ను ఏర్పరచాలని మరొక సభ్యుడు సూచించాడు, ఎసమతులు హెచ్చించడానికి గాను ఎసమతి పన్నును రద్దుచెయ్యాలని ఇంకొక సభ్యుడు సూచించాడు. తేయాకు పరిశ్రమ విస్తరణకు ప్రచారంచేసే నిమిత్తం ఒక స్థాయిసంఘాన్ని యేర్పరచాలని మరొక సభ్యుడు కోరాడు అన్ని సూచనలను సెలెక్టుకమిటీవారు విచారిస్తారని వాణిజ్యసభ్యుడు శ్రీ కర్మర్ కర్ హామీ యిచ్చినమీదట సభవారు ప్రతిపాదనమును ఆమోదించారు. సభ సమాప్తమైంది.

బొంబాయిలో నౌకా దినోత్సవం

రేవులోని ఓడలమీదికి బాలబాలికల 'దాడి'

బొంబాయి, డిసెంబరు 20: విద్యార్థులు, బడిపిల్లలు, బాలభటులు అడిగా దాదాపు 30,000 మందిప్రేక్షకులు ఇవాళ రంగురంగుల అలంకారాలతో సింగారింపబడిన స్థానిక నౌకాశ్రయం మీదికి, అందులో ఓడలమీదికి "దాడి" జల్లారు. నౌకాదిన పంబరాల సందర్భంలో నేడు ఆ నౌకాశ్రయాన్ని బాహాటంగా తెరిచిపెట్టారు.

బాలబాలికలు ఓడలమీద విచ్చలవిడిగా విహరిస్తూ అందులోని విశేషాల నన్నిటినీ విమర్శగా చూచి ఆనందించారు పిల్లలేకాదు, పెద్దలు కూడా గుంపులగుంపులుగా జల్లి అక్కడి నేడుకలను చూచి సంతోషించారు. ధగధగమనే దీపమాలికలతో నౌకాశ్రయం రాత్రిపూట మరీ చాలా కలకలలాడింది.

భారతదేశ సింహద్వారంమీద భారతీ నౌకాదళధ్వజాన్ని ఎగరవేయడంతో ఈ ఉత్సవం నేటిఉదయం ప్రారంభింపబడింది. ఈ సింహద్వారంమీద భారతీ నౌకాదళ ధ్వజచిహ్నం ఎగరడం ఇదే తొలిసారి అని అనుకొంటున్నారు.

ఆస్ట్రియా శాంతిసంధి పై సంతకాలు

ఐక్యరాజ్యసమితి న్యూయార్కు, డిసెంబర్ 18: ఆస్ట్రియా శాంతి సంధిలో సంతకాలు చేయాలని ఐక్యరాజ్యసమితి రాజకీయసంఘం ఆదేశాన్ని ఆక్రమిస్తున్న నాల్గు రాజ్యాల వారిని ఆదేశించింది.

'ఆస్ట్రియాసంధి విషయమై తప్పందానికి రావడానికి నాల్గు రాజ్యాల వారు వెంటనే సూతనకృషి ప్రారంభించాలి. ఆస్ట్రియా ఆక్రమణను అంతంచేసి ఆ దేశం సర్వ స్వతంత్ర మయ్యేటట్లు చేయాలి' అని సభవారు చేసిన తీర్మానం నాలుగు రాజ్యాల వారిని కోరుతున్నది ఈ తీర్మానానికి అనుకూలంగా 48 దేశాలు వోటు చేశాయి. సోవియట్ ప్రతినిధిసభకు రాలేదు. పాకిస్థాన్, అఫ్‌గనిస్థాన్ వోటు చేయలేదు.

కృతి సమర్పణ సభలు

బాపట్ల, డిసెంబరు 14: నేడు శ్రీ హితైషణీ మండలి భవనమందు శ్రీ శివ కంకరస్వామి వారి అధ్యక్షతను కృతి సమర్పణ సభలు జరిగాయి. శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మగారు స్వామి వారికి ఖద్దరు వస్త్రముల సమర్పించారు పిమ్మట శ్రీ కూచిభోట్ల ప్రభాకర శాస్త్రిగారు "తెలుగు వెలుగు" అను కావ్యమును శ్రీమతి వరలక్ష్మమ్మగారికి కృతి సమర్పణ చేశారు శ్రీమతి వరలక్ష్మమ్మగారు కృతిని స్వీకరించి శాస్త్రిగారికి ఖద్దరు వస్త్రాలు సమర్పించి, చందన తాంబూలాలతో సత్కరించారు. శ్రీ తల్లావఝుల శివశంకరస్వామిగారు "ప్రతిభింగం" అను కావ్యమును శాస్త్రిగారికి సమర్పించారు. శాస్త్రిగారిది స్వీకరించి స్వామివారిని సత్కరించారు. శ్రీయుతులు పి. వెంకటేశ్వర్లు, టి. శివయ్యగార్లు వుపన్యసించారు.

తాష్కెంటు పరిశ్రమ

కంట్రోలు బిల్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 20. తేయాకు బిల్లును సెలెక్టుకమిటీ విచారణకు పంపాలనే ప్రతిపాదనమును నేడు ప్రజాసభవారు ఆమోదించారు. తేయాకు పరిశ్రమ కంట్రోలుకు బిల్లులో యేర్పాటు కలదు. భారత ప్రభుత్వానికి యిట్టి కంట్రోలు వుండడానికిగాను 'తేయాకు' బోర్డును యేర్పరచ దలుస్తున్నారు. భారతదేశమునుండి ఎగుమతి అయ్యే తేయాకుపై కస్టమ్సుపన్ను విధించాలని గూడా బిల్లు సంకల్పిస్తున్నది.

బిల్లును ప్రతిపాదిస్తూ శ్రీ కృష్ణదూబారిగారు ఇలా అన్నారు: తేయాకు పట్ల అభిమానం కలిగించేందుకు దేశంలోను, విదేశాల్లోను జరుగుతున్న ప్రచారం ప్రభుత్వానికి సంతృప్తి కలిగించలేదు. తేయాకుబోర్డు దేశీయ అమ్మకాల కంట్రోలు స్వీకరించేటందుకు బిల్లులో యేర్పాటులేదు. ఈ విషయాన్ని సెలెక్టుకమిటీ విచారణకు పదలవచ్చును ఈబోర్డు ప్రచారం బాగా జరిగిస్తుందని ఆశిస్తున్నాను. కొన్ని తేయాకు తోటలను పరిశ్రమ నిర్వహించడంలేదు అట్టి వానిని స్వీకరించడానికి బిలులో యేర్పాటులు వుండాలని సూచనలు వచ్చాయి. అవసరమైతే ఇట్టి స్వీకరణకై సెలెక్టుకమిటీ యేర్పాటు చేయవచ్చు."

చర్చ సమయంలో సభ్యులు కొన్ని సూచనలు చేశారు. సెలెక్టుకమిటీవారు తేయాకుతోటల పనివారి క్షేమమును, చిన్నదేశీయ ఉత్పత్తిదార్ల క్షేమమును కనిపెట్టి వుండాలని ఒకసభ్యుడు కోరాడు. తేయాకు పరిశ్రమను గూర్చి విచారించడానికి ఒక కమిషన్ను ఏర్పరచాలని మరొక సభ్యుడు సూచించాడు, ఎసమతులు హెచ్చించడానికి గాను ఎసమతి పన్నును రద్దుచెయ్యాలని ఇంకొక సభ్యుడు సూచించాడు. తేయాకు పరిశ్రమ విస్తరణకు ప్రచారంచేసే నిమిత్తం ఒక స్థాయిసంఘాన్ని యేర్పరచాలని మరొక సభ్యుడు కోరాడు అన్ని సూచనలను సెలెక్టుకమిటీవారు విచారిస్తారని వాణిజ్యసభ్యుడు శ్రీ కర్మర్ కర్ హామీ యిచ్చినమీదట సభవారు ప్రతిపాదనమును ఆమోదించారు. సభ సమాప్తమైంది.

అపహృత స్త్రీజన సముద్ధరణ చట్టం

ప్రజాసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 20: అపహృత జనసముద్ధరణబిల్లును (సవరణ) ప్రజాసభవారు నేడు ఆమోదించారు. ఈ బిల్లును స్టేటుకౌన్సిల్ వారు యిదివరకే ఆమోదించివుండిరి. అపహృత జన సముద్ధరణ శాసనకాలం 1952 సం॥ అక్టోబరు 31 తేదీన అంతమవుతూ వుండడంవల్ల దానిని 1954 సం॥ ఫిబ్రవరీ వరకు పొడిగించే ఆర్డినెన్సు అన్యాయులు జారీచేసివుండిరి. ఈ ఆర్డినెన్సు చట్టంగా చేయడమే ఈ బిల్లు ఉద్దేశ్యము ఈ చట్టం పర్తించే రాష్ట్రాలనుంచి చట్టం తర్తించని రాష్ట్రాలకు తీసుకొనిపోబడిన అపహృత జనమును ఉద్ధరించే అధికారం ఈ చట్టంద్వారా అపహృతజనమును పెండికికనుగొంటున్న ఉద్యోగీయులకు లభిస్తుంది.

వైదేశికశాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఎ. కె. చందా గారు బిల్లును ప్రతిపాదిస్తూ చట్టంకాలం పొడిగించాల్సినందుకు మూడు కారణాలు తెలిపారు. అభాగ్యులయిన కారుణ్యం చూపడం అవసరమవడంవల్లను, ఇండియాలోను, పాకిస్థానులోనుకూడా చాలా మంది అపహృతులు ఉన్నారని ప్రభుత్వానికి తెలియడంవల్లను, అపహృతజనమునూ వెదికి కనుగొని, వారిని స్వజనంవద్దకు పంపేపని పూర్తిచేయాలని ఇండియా పాకిస్థానులు తప్పందం చేసుకొనివుండడం వల్లను ఈ చట్టం కాలం పొడిగించడం అవసరమని చాందాగారు అన్నారు.

బిల్లును ప్రజాభిప్రాయానికి కంపాలని డా॥ పాండే కోరారు. శ్రీమతి రేణు చక్రవర్తి (ప. బెంగాలు-కమ్యూనిస్టు) బిల్లును సమర్థించారు. అపహృత జనోద్ధరణ సిబ్బంది తమ విధిని సరిగా నిర్వర్తించలేదని సర్దార్ హుకుం సింగ్ అన్నారు.

ప్రధాని నెహ్రూ జోక్యం కలిగించుకుని బిల్లును పార్టీ రాజకీయాలకు అతీతంగా వుంచాలని కోరుతూ ఇలా అన్నారు: పాకిస్థానమునుండి రాగోరుతున్న ప్రతి అపహృతస్త్రీని యిక్కడికి తీసుకొనిరావడం మన కర్తవ్యము. ఉభయప్రభుత్వాల సహకారంవల్లనే యిది సాధ్యమవుతుంది. మనసేన పాకిస్థానుకువెళ్లడం సాధ్యంకాదు. పాకిస్థానుసేన మనదేశం రావడానికి మనం అంగీకరించము. మానవకారుణ్య భావమున ఈ బిల్లును సభవారు ఆమోదిస్తారని ఆశిస్తున్నాను. ఇంకా కొంతమంది సభ్యులు మాట్లాడినతరువాత సభవారు బిల్లును ఆమోదించారు

ఆస్ట్రియా శాంతిసంధి పై సంతకాలు

ఐక్యరాజ్యసమితి న్యూయార్కు, డిసెంబర్ 18: ఆస్ట్రియా శాంతి సంధిలో సంతకాలు చేయాలని ఐక్యరాజ్యసమితి రాజకీయసంఘం ఆదేశాన్ని ఆక్రమిస్తున్న నాల్గు రాజ్యాల వారిని ఆదేశించింది.

'ఆస్ట్రియాసంధి విషయమై తప్పందానికి రావడానికి నాల్గు రాజ్యాల వారు వెంటనే సూతనకృషి ప్రారంభించాలి. ఆస్ట్రియా ఆక్రమణను అంతంచేసి ఆ దేశం సర్వ స్వతంత్ర మయ్యేటట్లు చేయాలి' అని సభవారు చేసిన తీర్మానం నాలుగు రాజ్యాల వారిని కోరుతున్నది ఈ తీర్మానానికి అనుకూలంగా 48 దేశాలు వోటు చేశాయి. సోవియట్ ప్రతినిధిసభకు రాలేదు. పాకిస్థాన్, అఫ్‌గనిస్థాన్ వోటు చేయలేదు.

కృతి సమర్పణ సభలు

బాపట్ల, డిసెంబరు 14: నేడు శ్రీ హితైషణీ మండలి భవనమందు శ్రీ శివ కంకరస్వామి వారి అధ్యక్షతను కృతి సమర్పణ సభలు జరిగాయి. శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మగారు స్వామి వారికి ఖద్దరు వస్త్రముల సమర్పించారు పిమ్మట శ్రీ కూచిభోట్ల ప్రభాకర శాస్త్రిగారు "తెలుగు వెలుగు" అను కావ్యమును శ్రీమతి వరలక్ష్మమ్మగారికి కృతి సమర్పణ చేశారు శ్రీమతి వరలక్ష్మమ్మగారు కృతిని స్వీకరించి శాస్త్రిగారికి ఖద్దరు వస్త్రాలు సమర్పించి, చందన తాంబూలాలతో సత్కరించారు. శ్రీ తల్లావఝుల శివశంకరస్వామిగారు "ప్రతిభింగం" అను కావ్యమును శాస్త్రిగారికి సమర్పించారు. శాస్త్రిగారిది స్వీకరించి స్వామివారిని సత్కరించారు. శ్రీయుతులు పి. వెంకటేశ్వర్లు, టి. శివయ్యగార్లు వుపన్యసించారు.

మద్రాసు భవితవ్య సమస్యను నిదానంగా పరిష్కరించవచ్చు

నెహ్రూ ప్రకటనపట్ల శ్రీ కూర్మయ్య పేట బాపయ్యగార్ల హర్షం

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, డిసెంబరు 20: మద్రాసు నగరాన్ని ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలనే ఆందోళనమాని భారత ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనను ఆంధ్రులంతా ఆమోదించాలని మద్రాసు మాజీ మంత్రి ఆంధ్రరాష్ట్ర హరిజన సేవకసంఘ కార్యదర్శి, శ్రీ వేముల కూర్మయ్యగారు అన్నారు.

శ్రీ టంగుటూరు ప్రకాశం, పొంబూరిగార్లవంటి నాయకులు ప్రధాని నెహ్రూ ప్రకటనతో తృప్తిచెంది, మద్రాసునగరం విషయంలో ఆంధ్రుల హక్కును గూర్చి వివాదం లేదనీయ రాదని అన్నారు. మద్రాసు నగరాన్ని గూర్చిన వివాదం పరిష్కారానికి కాంగ్రెసు అధిష్టాన వర్గానికి, భారత ప్రధానికి వదలి చేయవచ్చునని అన్నారు.

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పేట బాపయ్యగారు ఒక ప్రకటన చేస్తూ నిర్వివాద ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయంలో భారత ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనను ప్రశంసించారు. ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి, కృషికార్ లోక్ పార్టీ అధ్యక్షుడు ఆచార్య జి. రంగాగారలు చేసిన ప్రకటనపట్ల హర్షాన్ని వెలిబుచ్చారు. ఆంధ్రులంతా రాజనీతిజ్ఞతను ప్రదర్శించి, నూతన ఆంధ్రరాష్ట్ర నిర్మాణ కార్యక్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో హృదయపూర్వకంగా సహకరించాలని విజ్ఞప్తిచేశారు. ఆంధ్రరాష్ట్రావతరణను వ్యతిరేకించేవారు. గతంలో ఆంధ్రులు చేసిన త్యాగాలను, ప్రత్యేకరాష్ట్రం లేనందువలన ఆంధ్రులకు కలుగుతున్న విపరీత పర్యవసానాలను గుర్తుచేసుకోవలసినదిగా హెచ్చరించారు.

శ్రీ హరిసర్వోత్తమరావు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిశంబరు 21: ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం విషయమై నెహ్రూ నిర్ణయాన్ని బలపరుస్తూ అట్టి నిర్ణయం జరిపినందుకు హర్షిస్తూ, ఆంధ్రమహాసభ అధ్యక్షులు శ్రీ గాడిబర్ల హరిసర్వోత్తమరావుగారు ఢిల్లీనుంచి నేడొక ప్రకటన చేశారు.

నెహ్రూ ఈ తన నిర్ణయాన్ని ప్రకటిస్తు, ఈ రాష్ట్ర ఆవతరణకు సంబంధించిన ప్రజల అందరి తోడుబాటులోను ఇదివర్పడుతుందని ఆశించినట్లే, తానుగూడా ఆశిస్తున్నానని ఆయన ఈ ప్రకటనలో వ్యక్తంచేశారు.

మద్రాసునగరం విషయమై తగాదాలు, పేచీలు ఆవసరమని, ఇప్పుడు అది ఆంధ్ర తమిళవాదంగా పరిణమించడం అంతకంటే తగదని ఆయన అన్నారు. అంతేకాక ఈ విషయమై ప్రస్తుతి పరిస్థితులలో ఊహాగానాలు, మధారస్వప్నాలు ఇట్టివాటికి దిగడం గూడా చిలిపితనమే కాక, ఉపద్రవకారి అని ఆయన ఆంధ్రులనందరిని హెచ్చరించారు.

మద్రాసు భవిష్యత్తునుగూర్చి అట్టి పూహలకుపోతే ప్రస్తుతం అనవసరమైన కష్టాలుగూడా తలలెత్తుతాయని ఆయన అన్నారు.

రాష్ట్రావతరణ శుభసమయం

కళావెంకటరావుగారి ప్రకటన

మదరాసు, డిసెంబరు 21: "డాక్టరు కట్టూ చెప్పినట్లు స్వల్ప నియమితకాలములో రాజధానిని ఏర్పాటు చేసుకొనుట కష్టమైన విషయం. అందువలన కొంతకాలము ఆంధ్ర రాజధాని తాత్కాలికముగ నెన్న పురిలోనే వుండునట్లు అందరం కలిసి వ్యాయమూర్తి శ్రీ పాంచూను కోరవచ్చును. ఇది ఆంధ్రనాయకుల ఏకగ్రీవాభిప్రాయమునకు తావొసంగగలదని ఆశిస్తున్నాను" అని శ్రీ కళా వెంకట్రావుగారు ఇవ్వాళ మా ప్రతినిధితో అన్నారు.

శ్రీ వెంకటరావుగారు నిన్న ఉదయం పూరీపాసింజరులో మదరాసు వచ్చారు.

శ్రీ వెంకటరావుగారు ఆంధ్రరాష్ట్ర నిర్మాణము గురించి పార్లమెంటులో ప్రధాని చేసిన ప్రకటనపై ఇంకా ఇల్లా అన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఎట్లు తెచ్చుకుందామా అనే ఆలోచనగాని ఆందోళనగాని ఇంకఅప్రస్తుతము అనవసరము. ఎవరువప్పకున్నా వప్పుకోక పోయినా ఆంధ్ర రాష్ట్ర స్థాపన జరిగి తీరుతుంది. 1950 లో ఆంధ్రరాష్ట్ర స్థాపన విషయమై విభిజన సంఘం యత్నము శ్రీ ప్రకాశం గారితో సహా నలుగురు ఆంధ్ర సభ్యులు కొంతకాలము మదరాసులో తాత్కాలిక ఆంధ్ర రాజధాని వుంచుటకు ప్రయత్నించినట్లు శ్రీ ప్రకాశంగారే ప్రకటించి వుండిరి. కాని అది సాధ్యపడే సప్పుడు ఆంధ్ర రాష్ట్రము కదులుతో వలెనా లేగా అనే విషయము మాత్రము శ్రీ ప్రకాశం గారికి మిగిలిన ముగ్గురు విభిజనసంఘ సభ్యులకు అభిప్రాయ భేదము ఏర్పడింది. ఆ సందర్భంలో

శ్రీరాములుగారి తపస్సు పూర్తి ఫలితాలను చూడనిదే అన్య కార్యక్రమం ప్రారంభించరాదు

—స్వామీ సీతారాం విజ్ఞప్తి

మదరాసు, డిసెంబరు 21 :—

"శ్రీరాములుగారి తపో ఫలితాన్ని మనం ఇప్పుడిప్పుడే చూస్తున్నాము. దాని పూర్తిఫలితాలు ఇంకా పొందలేదు. తుఱ్ఱుపలపై పేరుకార్యక్రమాలను ఆలోచించడం సమంజసం కాదని నా అభిప్రాయం. భారతిప్రభుత్వం వారు పంపుతున్న ప్రధాన న్యాయమూర్తి వాంచూగారితో మనం సంపూర్ణంగా సహకరించి మన సాత్త్వికపరంగా మనం పరతా సిద్ధం చేసుకొని నివేదనం లో మనబుద్ధిని లగ్నం చెయ్యాలి" అని స్వామీ సీతారాం నిన్న హాయంత్రం త్యాగరాయనగరం పాంఘీకసాంస్కృతిక సంఘంలో శ్రీ శ్రీరాములుస్తారక సభలో మాట్లాడుతూ చెప్పారు. దొర్పల శోభనాద్రిశాస్త్రిగారు సభాధ్యక్షుడి వహించారు.

శ్రీరాములుగారి మృతికి సంతాప తీర్మానం చేశాక, వారి ఆత్మశాంతికై సభివారు రెండునిముషాలు నిలబడి ప్రార్థన చేశారు.

స్వామీ సీతారాం తమప్రసంగంలో ఇల్లా చెప్పారు: "ఏ సంప్రదాయమూ తిరిగి కైలే శ్రీరాములుగారు తమ ప్రాణాలను అర్పించారో అదే సంకల్పంతో నేను మద్రాసువచ్చాను. అయితే యీ భారాన్ని వారు తనపైన వేసుకొని తన పూర్తాహుతి అయిపోయినందుకు నేను వాళ్లో ఆశ్రమంలో ఉన్నాను గనుక వారిని ఆదర్శపరిస్తున్నాను. అయితే నేను ఇల్లా బతికిఉండటం ఉపకారమో అపకారమో దైవానికి తెలియాలి. ఈ జగత్తు అంతా, ఇందులో మన పడక, ఆయురారోగ్య భాగ్యాలు ఆ పరమాత్ముని ఆజ్ఞవల్ల నిర్ధారింపబడిఉన్న దే నేను రెండుపాట్లుఉపవాసం చేసినా 56 రోజులకు మించలేదు. శ్రీరాములు గారిమ్ము ఒక్కపాటి 59 రోజులు చేసి పూర్తాహుతి అయిపోయారు. అందువల్ల నా హృదయాన్ని నిశితం చేసుకొని వారికి నాఎడగల నైతిక బాధ్యతను నేను నిర్వర్తించి తీరుతాను."

"ప్రభుత్వ ప్రకటన ఆంధ్రరాష్ట్రం కస్తుండా రాదో చెప్పలేము. అది తొందరగా కావచ్చు. దీని వ్యవహారం ఎప్పుడో పోకాల్లోనం బల్చపై అన్నటులు కావచ్చు. అయితే నేను పెట్టిన షరతులకు జవాబు ఈ ప్రకటనలో ఉంది. ఇది ఎంతవరకు ఆంధ్రులకు తృప్తి కల్గించకలదంటే కాలమే నిర్ణయించాలి. ఏ కారణంవల్లనైనా రాష్ట్రం అనుకున్నప్రకారం రాకపోతే నేను పూర్తాంతం చెసిన ప్రతిజ్ఞ అనులలో నే ఉంటుందనీ, తుడిచివేయబడదనీ విన్నవించుకుంటున్నాను."

"అది ప్రాయోపవేశమో-ఏమో కాలాన్ని బట్టి అంతరంగాన్ని బట్టి, స్ఫురణమబట్టి వ్యవహరిస్తాను. నా తెలివిలో నిలవ ఉంది. అది అవిరళం అహింసామార్గాన అపకారాన్ని బట్టి పాకగలదు. రాబోయేఆంధ్రరాష్ట్రము, అహింసాప్రాతిపదికగా, పరోపకారాన్ని మై ఆంధ్రాభ్యుదయమునకు దారితీయగలదని, ఆ విధంగా మనల దైవము అనుగ్రహించి అందుకు తగిన ధైర్యోత్సాహాలను, పథకల్పాన్ని ప్రసాదించగలదని విశ్వసిస్తున్నాను"

"ఇక శ్రీరాములుగారు చేసిన త్యాగం అద్వితీయమై, నిరుపమానము ఏ సత్యాహింసలకోసమైతే, మహాత్ములకైతే ఆయన తాను బలిఅయిపోయాడో వాటికి మొప్పంతస్తే వీరస్వర్గమలంకరించిన ఆయన పరిశుద్ధాత్మ క్షోభిల్లుతుంది. కనుక ఏక్షణంలోనూ మనం దౌర్బల్యమార్గంలోకి పోరాదు. 1911 లో ఆంధ్రపత్రిక పూర్వపంపాదకులు చల్లపేశగిరి ప్రభృతులు వేసిన విత్తనము, క్షేత్రిక్షుడు, క్షోద్ధారకుడు మున్నగు మహామహులచే పోది చేయబడినేటికి ఫలించినది. అయితే రాబోయేది ఎంతమాత్రం వకిలీరాష్ట్రం కాదు. వచ్చేరాష్ట్రాన్ని గూర్చి వివిధాభిప్రాయాలు ఉన్నాయి. ఏమైనా మన అందరి దృష్టి నిర్మాణాత్మకంగా పోవాలి. శ్రీరాములుగారి పూర్తాహుతి వల్లనే ఆంధ్రరాష్ట్రం రావడానికి తిత్తిలకారణమని సర్వాంధ్రమూ ఏమో వాక్యములర్పిస్తాంది. అట్టి మహనీయుడు, పుట్టినపోటు, గిట్టినపోటు ఆంధ్రానికి రామముందిరములై పలలు. వారి ఆస్థికలు చితాభిస్మము అంధంతో, భారతంతో, మహాపంతో పంచభూతాల్లో ఐక్యమైపట్టి వివిధపుణ్యప్రదేశాల్లో నిమజ్జనం చేయాలి. బుద్ధుని అస్థికలవలె వారి అస్థికమను పెట్టి ఒక మంచి నిర్మాణం చేయవచ్చు జీవితచరిత్రవ్రాయవచ్చు. స్మారకనిధి ఏర్పరచవచ్చు. ఆ సేకరూపాలవారి సంస్మరణమూ ప్రతి ఆంధ్రుడు చేయవలసిన ధర్మంఉంది."

విశ్వనాథంగారి ఉద్బోధ

తెన్నేటి విశ్వనాథంగారు ఇల్లా చెప్పారు-"స్వాములవారు శ్రీరాములుగారి సేవను ఆధ్యాత్మిక తత్త్వంలో చెప్పారు. ఆ అధికారం మనకు లేదు. శ్రీరాములుగారికి సత్యాహింసలపై ఉన్న ప్రేమను వారి ఆదర్శాన్ని గ్రహించాలి. ఆంధ్రరాష్ట్ర ప్రకటన ఆంధ్రదేశమంతటా హర్షమని అంటున్నారు. వారు హర్షానికి కారణం కనిపించదు. రాష్ట్రం వస్తుందనీ హర్షిస్తున్న స్వామివారి ఇది ఏమి అవుతుందో అని తలుస్తున్నారు. మనకు త్యాగము, సత్యదీక్ష, అహింసాకారి చెప్పబట్టంలోను, ఇతిరచోట్ల ఆవకాశం వచ్చినచోట ఆంధ్రప్రజ అందుకు పనిచేయరు."

శ్రీరాములుగారి తపస్సువల్ల ఆంధ్రదేశంలోనూతోన్నాహం నిల్లినిరిసింది అక్కడక్కడ కొంతి అస్తికి పన్నంకలిగింది అది సత్యమని ఎవ్వరూ అనరు. అయితే ఆంధ్రజాతి చావలేదనీ మేల్కొన్నదనీ ఋజువుచేశారు. ఈ నినాదం సెహపండితుని చెవిలోకి, హృదయంలోకి, మనస్సులోకి వల్లిందో లేదో ఊహించలేము అయితే శ్రీరాములుగారిప్రాయోపవేశముద్ర చాలమంది హృదయాల్లో మనస్సులో పడిపోయింది. దాన్ని మనం భావించాలి, మననం చేయాలి. రాజకీయ రంగంలో గాని, పారమార్థిక రంగంలో గాని ప్రధానుడుగాక అకస్మాత్తుగా శ్రీరాములుగారు ముందుకువచ్చి ఆత్మ బలిదానం చేసి తన తేజస్సును జగత్తుకు చాటాడు. జీవన్ క్రయిస్తుగూడా జీవితమంతా చెప్పదగిన సంఘటన ఒకటి. అదిగూడా ఉన్నట్టు కనిపించదు. కాని అతను చనిపోయి రెండు మూడు వందల ఏళ్లకు అతని ప్రతిభ బయటపడింది. అయితే శ్రీరాములుగారి త్యాగం ఆంధ్రుల సద్గదాన్నికి కారణాలు. హ్యాములవారు అన్నటులు శ్రీరాములుగారు పుట్టినచోటు, ప్రాయోపవేశం చేసినచోటు దేశముందిరాలు కావాలి. ఇది శ్రీరామమందిరాలై ఆంధ్రలక్ష్మీ పునరుద్ధరణకు మొదటి మందిరాలు క్రింద ఆశీర్వాదం. ఆంధ్రరాష్ట్ర సిద్ధికై సత్యాహింసలకై ఆమరణ ప్రాయోపవేశంచేసి ఆత్మ బలిదానం చేసినవారి ఆత్మశాంతికై ప్రార్థనలు చేద్దాము".

శ్రీ విజయనగరం రాజాగారు శ్రీరాములుగారి త్యాగమూ యాజ్ఞవల్క్యరీతిలోనుఅపూర్వమైనదనీ, దౌర్బల్యమే ఏ సమస్యకుగాని పరిష్కారమార్గం అనే వారికి చక్కగా బుద్ధిచెప్పేటట్లు వారి ఆత్మ బలిదానం గుణపాఠం నేర్పినదనీ, వారి స్మారక మందిరాలకు ప్రతివారు యథాశక్తిన తోడ్పడాలనీ అన్నారు.

జయంతి కామేశ్వరరావుగారి అభివందనాలతో సభి ముగిసింది.

చెన్నపురి ఆంధ్ర మహాసభ

మదరాసు, డిశంబరు 20: చెన్నపురి ఆంధ్రమహాసభ కార్యవర్గంవారు ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము కోసం ప్రాణార్పణం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములుగారి అసమాన త్యాగమును ప్రస్తుతించి అందుకు కృతజ్ఞత తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి కలగాలనియ కోరుతూ తీర్మానించి సభిని వాయిదా వేశారు

శ్రీ శ్రీ పొట్టిశ్రీరాములుగారిసేవను ప్రస్తుతించటానికి చెన్నపురి ఆంధ్ర మహాసభ యాజమాన్యమున రేపు 22 వ తేదీ హా 6 గం సభాభవనంలో సభి జరుగుతుంది. శ్రీయుతులు టి. ప్రకాశం బులుసుపాంయూర్తి జలగం సుబ్రహ్మణ్యం మొదలగువారు ప్రసంగిస్తారు.

ఆ సంఘంవారు తమ పరుసను చాలా తగ్గింపు ధరలకు అమ్ముతున్నారు. మధ్య తరగతి ప్రజలూ, తక్కినవారూ కూడ రానున్న సంక్రాంతి పండగకూ, అటు తరువాతి దీపావళికీ కూడ ఇప్పుడే ఈ బట్టలు కొనడం మంచిది. ఈ బట్టలు రాష్ట్రంలో పర్వతాల వ్యాపించియున్న 124 ఎంపోరియములలోనూ, రాష్ట్రం అవతల ఇంకా కొన్ని ముఖ్య పట్టణాలలోకూడ దొరుకుతున్నాయి నగరంలో ఇట్టిఎంపోరియములు 10 ఉన్నాయి జిల్లాల్లోకూడ అన్ని ఎంపోరియములలోనూ ఈ పరుకు సమృద్ధిగా వుంది ఈ పరుకు నే అచ్చంగా పోలిన మిల్లు పరుకు విషయంలో ప్రజలు జాగ్రత్త వహించాలి. "బో ఆపెక్స్" గుర్తు ప్రతి గుడ్డమీదా బాగా గమనించి, పుచ్చుకోవాలి తైవారు వేసి మూచుకొనడానికై ఈ దిగువ మిల్లు బట్టల ధరలూ, చేనేత బట్టల ధరలూ రెండూ ఇస్తున్నాను :-

	రకం	పొడవు	చిల్లర ధర మిల్లు			గజానికి చేనేత		
థోవతులు	మధ్యరకం	80"	1	0	0	0	12	0
	మేలి రకం	80"	1	1	6	0	18	0
,,	అతి మేలి రకం	80"	1	12	0	1	10	0
చీరలు	మేలి రకం	46"	1	4	0	0	14	6
,,	అతి మేలి రకం	40"	1	7	0	1	6	6

మధ్యరకమకగా 18 మొదలు 82 కాంట్లు, మేలింక మనగా 82-48, అంగుళాలు పైబడినవి అతి మేలింకం.

శ్రీ పొట్టి శ్రీరాములుగారి నిర్యాణానికి ప్రవాసాంధ్రుల సంతాపం

ఆంధ్రప్రజకో కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీమతి కామేశ్వరమ్మగారు శ్రీ పొట్టి శ్రీరాములుగారి మరణంపట్ల తమ సంతాపం వెలిబుచ్చుతూ యిలా ప్రకటిస్తున్నారు:

"శ్రీ పొట్టి శ్రీరాములుగారి మరణవార్త నాకు చాలా ఖేదము కలిగిస్తున్నది. ఆ మహావ్యక్తి కార్యదీక్ష, పట్టుదల ప్రశంసించ తగ్గని వారు చేసిన త్యాగము పూర్వమ్య లెవరునూ చేయలేదు. స్వరాజ్యసాధనకై యీవిధముగ ప్రాయోపవేశము చేసి మరణించినవారు లేరనియే చెప్పవచ్చును అటువంటిది రాష్ట్రనిర్మాణమునకై పిరింతిని త్యాగమును చేయుట అందరికీ గర్వకారణము"

కలకత్తా ఆంధ్రుల సంతాపం

ఈనెల 16 వ కలకత్తా ఆంధ్ర సంఘంవారు నేడు సమావేశమై ఆంధ్రరాష్ట్రోద్యమంలో ప్రాణాలర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములుగారి మరణంపట్ల తమ తీవ్ర సంతాపం వెలిబుచ్చుతూ, తీర్మానం చేశారు.

బొంబాయి

ఆంధ్రవిద్యార్థి సంఘంవారు ఈనెల 16 వ తేదీన శ్రీ వారణాసిగారి అధ్యక్షతను సమావేశమై శ్రీ పొట్టిశ్రీరాములుగారి త్యాగవిరతిని ప్రసంసిస్తూ వారి మరణంపట్ల తమ విచారాన్ని వెలిబుచ్చుతూ వారి కుటుంబానికి తమ హానుభూతిని తెలియజేస్తూ తీర్మానించారు.

ఆంధ్రమహాసభ వారి ఆశ్చర్యమువ శ్రీ కంఠంపాటి సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగిన సమావేశంలో ఆంధ్రరాష్ట్ర సిద్ధికై ప్రాణార్పించిన శ్రీ పొట్టి శ్రీరాములుగారికి జోహార్లు అర్పిస్తూ, వారి ఆత్మకు శాంతి కలుగాలని తీర్మానించారు.

సాగర్ విద్యార్థుల సంతాపం

ఈనెల 16 వ తెదిన సాగర్ విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులు శ్రీ యస్. పి. సింగ్ గారి అధ్యక్షతను సమావేశమై శ్రీ పొట్టి శ్రీరాములుగారి నిర్యాణంపట్ల తమ తీవ్రవిచారం వెలిబుచ్చుతూ త్యాగవిరతిని కలుసుకలెవని భగవంతుని ప్రార్థిస్తూ తీర్మానించారు. ఎభ్యులంతా రెండు నిమిషాలు నిశ్శబ్దంగా నిలుచున్నారు.

ఖర్గపూరు

ఆంధ్రరాష్ట్రోద్యమ సహాయ సంఘ కార్యవర్గి శ్రీ ఆర్. ఆశ్చర్యరాంగారు శ్రీ పొట్టి శ్రీరాములుగారి మరణంపట్ల తమ తీవ్రవిచారమును వెలిబుచ్చుతూ ఒక ప్రకటన చేస్తున్నారు

చక్రధరపురం

ఆంధ్ర సంఘంవారు యీనెల 16వ తేదీ సమావేశమై శ్రీ పొట్టి శ్రీరాములు గారి త్యాగదీక్షను కొనియాడుతూ, వారి మరణంపట్ల తమ గాఢవిచారమును వెలిబుచ్చుతు తీర్మానించారు.

కొణకంచి

గ్రామస్థులు యీనెల 16 వ తేదీ శ్రీ చక్రధరరావుగారి అధ్యక్షతను సమావేశమై ఆంధ్రరాష్ట్ర సిద్ధికై అసువులు వీడిన శ్రీ పొట్టి శ్రీరాములుగారి నిర్యాణంపట్ల తమ తీవ్ర సంతాపమును వెలిబుచ్చుతూ తీర్మానించిరి. శ్రీ సీతారామయ్య, రామకోటయ్య, వీరయ్య గార్లు మాట్లాడారు.

వెంకటగిరి

ఇక్కడ యీనెల 16 వ తేదీపూర్తి హర్తాలు జరిగినది. పాయింత్రం జరిగిన బహిరంగసభలో శ్రీ పొట్టి శ్రీరాములుగారి పూర్ణాహుతికి చింతిల్లుచూ పలువురు ప్రసంగించిరి.

తరిమెల

కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యమున శ్రీ టి. కృష్ణారెడ్డిగారి అధ్యక్షతను యీనెల 17 వ తేదీన జరిగిన బహిరంగసభలో శ్రీ పొట్టి శ్రీరాములుగారి త్యాగదీక్షను కొనియాడుతూ పలువురు వుపన్యసించారు. అనంతరం వారి మరణమునకై తమ విచారం వెలిబుచ్చుతూ ఒక తీర్మానం చేశారు.

రాయచోటి

పురజనసంఘంవారి అధ్వర్యమున శ్రీ కె కృష్ణమూర్తిశెట్టిగారి అధ్యక్షతను యీనెల 16-వ తేదీన బహిరంగసభ జరిగినది. ఆంధ్రరాష్ట్ర సిద్ధికై ప్రాణాలర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములుగారి మరణంపట్ల తమ విచారమును వెలిబుచ్చుతూ, వారికుటుంబానికి తమ సానుభూతిని తెలుపుతూ తీర్మానించారు.

కంచికచర్ల

సానిక బోర్డుహైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈనెల 16 వ తేదీన ప్రధానోపాధ్యాయుని అధ్యక్షతను సమావేశమై ఆంధ్రరాష్ట్రోద్యమంలో ప్రాణమును త్యాగప్రాయముగ పెంచి దారపోసిన శ్రీ పొట్టి శ్రీరాములుగారి త్యాగవిరతిని కొనియాడుతూ, వారి కుటుంబమునకు తమసానుభూతిని తెలియబర్చుతూ తీర్మానించారు

చీరాల

గుంటూరుజిల్లా చేనేత కాంగ్రెసు వారు ఈనెల 16 వ తేదీన చేబోలు సుబ్బారావుగారి అధ్యక్షతను సర్వసభ్య సమావేశంజరిపి శ్రీ పొట్టి శ్రీరాములు గారికి జోహార్లర్పించుతూ, వారి కుటుంబమునకు తమసానుభూతిని తెలుపుతూ తీర్మానించారు.

యడ్లపల్లి

బోర్డు హైస్కూలు ఉపాధ్యాయవర్గంవారు యీనెల 16 వ తేదీ సమావేశమై, శ్రీ పొట్టి శ్రీరాములుగారి నిర్యాణమునకు తమ సంతాపం వెల్లడిస్తూ, వారి కుటుంబమునకు తమ సానుభూతి తెలియజేస్తూ తీర్మానించారు.

ఎమ్మిగనూరు

రేడియోద్వారా శ్రీ పొట్టి శ్రీరాములుగారి మరణవార్త తెలియగనే యిక్కడ యీనెల 16 తేదీ పూర్తి హర్తాలుజరిగినది. పాయింత్రము పట్టణ కాంగ్రెసు యాజమాన్యాన శ్రీ యం. రామచంద్రరావువాయుడుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో శ్రీ పొట్టి శ్రీరాములుగారి మరణంపట్ల తమ తీవ్రసంతాపం వెల్లడిస్తూ, వారి కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేస్తూ తీర్మానించారు. శ్రీ వారం భీమప్ప, శేషణ్ణబుర్లి, రామచంద్రరావు వాయుడుగార్లు వుపన్యసించారు.

బళ్లారి

పట్టణ యువజన ఫెడరేషన్ వారు యీనెల 17 వ తేదీ సమావేశమై శ్రీ పొట్టి శ్రీరాములుగారి మృతికి తమ సంతాపం తెలియజేస్తూ తీర్మానించారు.

జగ్గయ్యపేట

శ్రీ పొట్టి శ్రీరాములుగారు మరణించారని రేడియోద్వారా తెలియగనే యిచట ప్రజలు యీనెల 16 వ తేదీన శాంతియుతముగ హర్తాలు జరిపారు. అనంతరం ఆర్. యస్ యస్. కార్యాలయంలోను, బోర్డు హైస్కూలులోను సంతాప సభలు వారి ఆత్మశాంతికై దైవప్రార్థనలు జరిగినవి.

సంగం జాగర్లమూడి

పర్వజన విద్యాపరాయిణీ పుణ్యస్థభాండాగారం కార్యవర్గంవారు ఈనెల 16 వ తేదీన సమావేశమైన ఆంధ్రరాష్ట్ర తిర్మాణమునకై ఆత్మబలి దానమునగావించిన శ్రీ పొట్టి శ్రీరాములుగారి త్యాగదీక్షను ప్రశంసిస్తూ వారి మరణమునకు తమ తీవ్ర సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించారు.

భారత సేవాసమాజం మహిళాశాఖవారు శ్రీ కాకాని రంగమ్మగారి అధ్యక్షతను సమావేశమై శ్రీ పొట్టి శ్రీరాములుగారి ఆత్మశాంతికై భగవత్ ప్రార్థనలు జరిపిరి. అనంతరం వారి కుటుంబానికి తమ సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

నంద్యాల

పురపాలకసంఘంవారు యీనెల 18 వ తేదీన ఛైయిర్మన్ శ్రీ హెచ్. సేతుమాధవరావుగారి అధ్యక్షతను సమావేశమై శ్రీ పొట్టి శ్రీరాములుగారి మరణానికి తమ తీవ్రసంతాపం వెల్లడిస్తూ తీర్మానించారు.

శీతారాంపురం

ఇక్కడ వున్న గనుల కార్మిక సంఘంవారు 16 వ తేదీ సమావేశమై శ్రీ పొట్టి శ్రీరాములుగారి మరణంపట్ల తమ సంతాపం తెలియజేస్తూ తీర్మానించారు.

బంటుమిల్లి

పురజన సమితివారు శ్రీ పొట్టి శ్రీరాములుగారి మృతికి తమ సంతాపం వెల్లడిస్తూ, శ్రీరాములుగారి లక్ష్యసిద్ధికై కృషి చేస్తామని ప్రతిజ్ఞబూనారు.

అడవుల సంరక్షణ

మదరాసుప్రభుత్వ ప్రకటన

మదరాసు, డిసెంబరు 20 :-మదరాసుప్రభుత్వ అడవుల సంరక్షణగురించి ఇల్లా ఒక ప్రకటన చేసింది.

"వర్షాలు పడకపోవడంవల్ల ఏర్పడిన ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రంలో పశుగ్రాసం కరువైంది. ఈ స్థితిని తొలగించేందుకై అనంతపురం, బళ్లారి, కడప, కర్నూలు, చిత్తూరు, ఉత్తర ఆర్కాటు, నెల్లూరు, గుంటూరు జిల్లాలలోని రిజర్వు అడవులలో పశువులను ఉచితంగా మేపుకోడానికి, గడ్డిని కోసుకుపోడానికి ప్రభుత్వం అంగీకరించింది. ప్రస్తుత పరిస్థితులనుబట్టి, నేడు పశుగ్రాసాని అడవులే ఆధారాలు. గనుక కొనుచిచ్చునుండి అడవులను రక్షించి, తద్వారా అడవులలోని పశుగ్రాసాన్ని కాపాడడం ఎంతైనా అవసరం. అటవీశాఖతగిన రక్షణ చర్యలు తీసుకుంటున్నప్పటికీ, రిజర్వు అడవులలోని కొన్ని భాగాలకూ, ముఖ్యంగా గ్రామాలను ఆనుకొనిఉన్న అడవులనూ ఏప్రిల్ లేదా మే నెల వర్షాలమూలంగా కొత్తగడ్డి మొలుస్తుందన్న ఉద్దేశ్యంతో, గ్రామస్థులూ, గొడ్లకాపరులు చిచ్చు పెడుతున్నారు. పశుగ్రాసానికి కరువు యేర్పడ్డ ఈ రోజుల్లోకూడా అడవులకు నిప్పంటిస్తే, గడ్డి, గవరలకు అధారమైన అడవులు పాడైపోవడం, తక్ష ఫలితంగా మేతలేక పశువులు చనిపోవడం జరుగుతుంది. ప్రజలు బుద్ధిపూర్వకంగా నిప్పు అంటించడంవల్ల నే అడవులు తగులబడిపోతున్నవి. ముఖ్యంగా ప్రజల అజాగ్రత్తవల, అనగా కాలుచున్న సిగరెట్, బీడీ ముక్కలను అడవులలోకి విసరడంవల్ల అడవులకు ఇట్టి ప్రమాదాలు ఏర్పడుతున్నవి. బీడీ, సిగరెట్ ముక్కలను అడవుల మీదకు విసరడంవల్ల కలిగే అపారనష్టంగురించి ఏమాత్రం ఆలోచించకుండా కొంతమంది ఇట్టి పనులు చేస్తారు."

కారుచిచ్చు యాలంగా పేలాధిటన్నులపశుగ్రాసానికి, చెట్టుకు ధూమికి, అడవుల్లో నివసించే జంతువులకు కలిగే నష్టాన్ని రూపాయలు, అణాలు, పైసల్లో అంచనా వేయడం అసాధ్యం.

పేల తీవ్రంగా కొలడంవల్ల గట్టి పశువులు. దాని మీదపడిన విత్తనాలు, వర్షాలు పడినప్పటికీ, కుంటలవు, రిజర్వు అడవులకుండా ముఖ్యమైన నదులూ, జలధారాలు ప్రవహిస్తవి. వాటికడ్డంగా, వ్యవసాయానికి నీటిని నిల్వజేయడానికి, విద్యుత్తును ఉత్పత్తి జేయడానికి పైకాలా, మెట్టూరు, పాపనాశనం, దిగువభవానీ వగైరా డాములు నిర్మింపబడినవి. అడవులనుండా ప్రవహించే జలధారాలమీద ఆనకట్టమైన పంట కెరువులు అధారపడివుంటవి జలధారాల ఒడ్డునఉన్న అడవులకు నిప్పంటుకున్నప్పటికీ, సందర్భంలో, గట్లకోతల ఫలితంగా ఇట్టి జలధారాలపై ఆధారపడిఉన్న రిజర్వాయిర్లు, చెరువులు మెరక పేరుకుపోతవి. జలాశయాలు నిరుపయోగం అవుతవి. గ్రామస్థులు, పశువులున్నవారు, రిజర్వు అడవుల్లో అవసరమున్నవారు అందరూ సహకరిస్తేనే వనదమానాలు నివారింపబడగలవు. గ్రామాధికారులు గ్రామాల్లో నివసించే ఇతర అధికారులు, గ్రామప్రాంతాల్లోని ఉపాధ్యాయులు సరైన ప్రజాభిప్రాయాన్ని ఏర్పరచటంలో ముఖ్యపాత్రను వహించగలరు వనదహనాల దుష్ఫలితాలను వ్యతిరేకంగా విస్తార ప్రచారం జరుపటం తక్షణావసరం.

అటవీశాఖాధికారులు, అడవులకు అగ్ని ప్రమాదాలను తొలగించడంలో గ్రామస్థులకున్న బాధ్యతను వారికి తెలియపర్చడంద్వారా ఇటి ప్రమాదాలను తొలగించవచ్చు.

అడవులకు నిప్పు అంటుకున్న వెంటనే సకాలంలో ఆర్పడాన్ని తొలగించడం ద్వారా ప్రమాదాన్ని తొలగించవచ్చు. అడవికి నిప్పు అంటుకున్నప్పుడు ప్రజలు పరుసగా నిలబడి ఆకులు దట్టంగాఉన్న కొమ్మలతో బాదడంద్వారా అగ్నిని ఆర్పవచ్చు మండుతున్న గడ్డిమీద అర్పడానికి పారలూ, గొడ్డళ్లూ, కుండలు వగైరా పనిముట్లను ఉపయోగింపవచ్చు.

1882 మద్రాసు అటవీచట్టం 23 వ సెక్షన్ కింద అడవుల నిప్పుడు అర్పడంలో అడవుల్లో ఉచితంగా పశువులను మేపుకు పోవారూ, గడ్డిని కోసుకొని పోయేవారూ, గ్రామాధికారులు వగైరా పోలీసులకూ, అటవీశాఖాధికారులకు సహాయపడాలి.

మద్రాసురాష్ట్ర ప్రజలకు విస్తారమైన వనసంపద ఉన్నది. అడవులను పోషించి, సంరక్షించటం తమవిధి అని గుర్తించినప్పుడే ప్రజలు వాటి సంపదను పొందగలుగుతారు. అగ్నిప్రమాదాలనుండి అడవులను రక్షించడంలో ప్రభుత్వంతో సహకరిస్తారని ఆశిస్తున్నాము.

తుపాను ప్రాంతాలకు ధాన్య, వస్త్ర విరాళాలు

తంజావూరు, తిరువరపల్లి జిల్లాలో తుపానుకు గురైన ప్రాంతాలకు విరాళాలుగా పంపే ధాన్య వస్త్రాలను ఉచితంగా, రవాణా చేయవలసిందిగా దక్షిణ రైల్వేకు ఇండియా ప్రభుత్వ రైల్వేశాఖ ఉత్తర్వు చేసింది.

క్రీడారంగం:

పాకిస్తాన్ - ఈస్టుజోన్ క్రికెట్ పోటీల్లో

రంజీ ట్రాఫీ పోటీలో ఉత్తర ప్రదేశ్ ఆటగాడు ఖన్నా 'సెంచరీ' సంపాదన

జమ్షెడ్పూర్, డిశంబరు 21 : పాకిస్తాన్, ఈస్ట్జోన్ క్రికెట్ పోటీ నేడు డ్రాగా ముగిసింది పాకిస్తాన్ జట్టు నేడు బాటింగ్ కొనసాగించి లంచి వేళకు 7 వికెట్ల నష్టానికి 200 పరుగులుతీసి డికేర్ చేశారు మొదటి ఇన్నింగ్స్లలో వారు 345 పరుగులుతీసి డిక్లేర్ చేశారు. ఈస్ట్జోన్ మొదటి ఇన్నింగ్సులో 211 పరుగులుతీసి అంతా అవుటయారు. కాగా ఈస్ట్జోన్ గెలవాలంటే 180 నిమిషాలలో 335 పరుగులు తీయవలసివుంది. కాని ఆట ముగిసేసరికి వారు 6 వికెట్ల నష్టానికి 167 పరుగులు తీశారు

పాకిస్తాన్ రెండో ఇన్నింగ్సులో ఖుర్షీద్ అహ్మద్ 69, ఇజ్జాద్ ఆలీ 48, జుల్ఫికర్ అహ్మద్ 26 పరుగులు తీశారు

ఈస్ట్జోన్ రెండో ఇన్నింగ్సులో ఓం ప్రకాశ్ 50 పరుగులుతీసి అవుటు కాకుండా నిలిచాడు. బి. ఘోష్ 27, శివాజీరావ్ 25, సుధర్ దాస్ 22, సుతే చెటర్జీ 19 పరుగులు తీశారు.

హనీఫ్ జన్మదినం

పాకిస్తాన్ క్రికెట్ జట్టులోని హనీఫ్ మహమ్మద్ కు నేడు 17 యేండ్లు నిండాయి ఈ సందర్భంలో టీహార్ క్రికెట్ అసోసియేషన్ వారు సభ జరిపి అతనికి ఒక పార్కర్ పెన్ పెన్, పెన్సిల్ బహూకరించారు. పాకిస్తాన్ జట్టు కెప్టెన్, తూర్పోజ హనీఫ్ జన్మదినమే కాక పాకిస్తాన్లో క్రికెట్ క్రీడకు కూడా జన్మదినమనీ, ఈ రెండూ కలియడం చిత్రమేననీ అన్నారు.

రంజీట్రాఫీ క్రికెట్

బాగల్పూరు, డిసెంబరు 21: రంజీట్రాఫీ క్రికెట్ మొదటి రౌండులో నేడు ఉత్తరప్రదేశ్ 285 పరుగులుతీసి అంతా అవుటయి రెండో ఇన్నింగ్సు ముగించారు. మొదటి ఇన్నింగ్సులో వీరు 274 పరుగులుతీసి వున్నారు మధ్యప్రదేశ్ మొదటి యిన్నింగ్సులో 250 పరుగులు తీసివున్నారు కాగా వారు గెలిచేందుకు ఇంకొకరోజులో రెండోఇన్నింగ్సు ఆడి 210 పరుగులు తీయవలసి వుంది.

ఉత్తరప్రదేశ్ రెండో ఇన్నింగ్సులో బలీ బీర్ ఖన్నా 114, బాలసుందరం 48, సునీల్ చెటర్జీ 33. అష్టజ్ అహమద్ 25, కె. జీవా 28 పరుగులు తీశారు.

రంజీట్రాఫీ సౌత్జోన్

మద్రాసు, డిసెంబర్ 22: రంజీట్రాఫీ క్రికెట్ సౌత్ జోన్ ఫైనల్ మద్రాసు, మైసూర్ జట్టులకు ఈ 27, 28, 29, 30 తేదీలలో బెంగుళూరులో జరుగుతుంది. మద్రాసుజట్టులో యీ దిగువవారు పాల్గొంటున్నారు. వి. ఆర్. రంగాచారి (కెప్టెన్), బి. పి ఆల్వా, డి ఎల్ చక్రవర్తి, యమ్. స్వామినాథన్, ఎం సూర్యనారాయణ, పాత్రిక ఫిట్జాడో, ఎం. బాలకృష్ణన్, ఎ. జి కృపాల్ సింగ్, ఎం. జి భాస్వరాయణ, ఆర్. టి. పార్థసారథి, ఎ. కె పారంగపాణి, రిజర్వు జి అబ్రహాం, ఆర్. రాఘవన్, టి. రాజశేఖర చెట్టి.

* * *

గిండిగుఱ్ఱపు పందాలు

మదరాసు, డిశంబరు 21 : మదరాసు గుఱ్ఱపు పందెములలో నిన్న బియన్నా పుష్పు (ఇ. జే. మార్టిన్స్ గారి గుఱ్ఱము) కణ్ణప్పన్కప్ పందెమును గెలిచింది లోకాల్కో రెండవదిగాను విండ్సర్ లాస్ మూడవదిగాను గెలిచాయి.

ఫలితాలు యీ రీతిగా నుండినవి మధురప్లేట్ డివి 2-6 ఫ. సన్బాకెట్ (2) స్వీట్ రావెండర్, (3) జప్పీ లోర్, (4) హాండ్లీక్రాస్.

డివిడెండ్లు గెలుపునకు రూ 20 ప్లేసులకు రూ 10, 18, 22.

కే. ఓగోర్డీ జ్ఞాపకప్లేట్ (7 ఫ.) (1) వైట్లుహాని (2) సీస్పాలో (3) ఫారో పమ్ (4) మాస్టర్ పీస్.

డివిడెండ్లు గెలుపునకు రూ. 20 ప్లేసులకు రూ. 12, 30, 12

డార్జిలింగ్ ప్లేట్ (1 మై.) (1) కెల్ ఏడెర్ (2) జిప్సీక్వీన్ (3) షీట్ అంకర్ (4) గ్రేస్ డార్లింగ్.

డివిడెండ్లు గెలుపునకు రూ. 28 ప్లేసులకు రూ. 14, రూ. 20, రూ. 16.

తుపాను దెబ్బతిన్న ప్రాంతాల సహాయానికి ఉద్దేశింపబడిన ఇతర ధాన్య వస్త్రాల విషయంలో ఇప్పటి గూడ్స్, పార్సెల్ రేట్లలో సగం తగ్గింపును మంజూరు చేయవలసిందిగా దక్షిణ రైల్వే కోరబడింది. ఈ సగం తగ్గింపుకు అదివంగా మామూలు డెర్మిరే



ఢిల్లీలో కాంగ్రెస్ భవనంలో స్థాపించిన సర్దార్ పటేల్ కంచు విగ్రహానికి ఇటీవల ప్రధాని నెహ్రూ ఆవిష్కరణ మహోత్సవం జరిపారు.



ఈనెల 19 వ తేదీనాడు న్యూఢిల్లీ-రాష్ట్రపతి భవనంలో యం. ఆర్. ఏ. నాయుడు డాక్టరు బూచ్‌మన్‌కు రాష్ట్రపతి రాజేంద్రబాబూ ఆదరాభినందనలు.

డిసెంబర్ 16 వ తేదీన, యుగాస్లావ్ సుహృద్రాయబారవర్గం భారతి రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ రాధాకృష్ణన్ను సందర్శించారు.



ఆఫ్రికా తూర్పు ఆఫ్రికా నుంచివచ్చిన భారతీయ విద్యార్థులు, వీరు సెలవారాలపాటు భారతదేశంలో పర్యటించుకొన్నారు



రాయదుర్గంలో ఇటీవల సన్మానం పొందిన రాయలసీమ కవులు.

యుగాస్లావ్ సుహృద్రాయబారవర్గం రాజఘాట్‌లో మహాత్ముని సమాధిమీద పుష్పమాల అర్పించారు.

బాకా సంబంధమైన విమాన యానంలో శిక్షణ పొందుతున్న భారతి నౌకాదళోద్యోగులకు ఉత్తరాలోక బోధకుడు వివిధాంశాలను గురించి బోధపరుస్తున్న దృశ్యము.

ఈజిప్టు ప్రధాని జనరల్ నజీబ్ మజీ ప్రధాని ముస్తఫా నహాసుతో ఇటీవల సైనోలో కలుసుకొన్నప్పుడు వుభయులూ పరస్పర అభినందించుకొన్న దృశ్యం.

ఈ నెలలో నే భోపాలులో జరిగే అఖిలభారత హిందూ మహాసభ వార్షికసభకు అధ్యక్షతవహింపనున్న యస్. సి. చటర్జీగారు

అంతర్జాతీయ పాంథిక సంక్షేమ సంఘం ప్రతినిధులకు నగరంలో జరిగిన పౌరసత్కార సందర్భంలో మద్రాసు మేయర్ శ్రీ చంగల్వరాయన్ సంక్షేమ సభాధ్యక్షులు జార్జి ఇ. హెయినీని ఆహ్వానించారు.

ఆదివ అంతర్జాతీయ సంఘసేవా మహాసభలో పాల్గొన్న ఆంధ్ర ప్రతినిధులలో కొందరు. మహాసభ తాలూకు ఆంధ్రశాఖా సంఘానికి అధ్యక్షులైన గోపాలరెడ్డిగారు, ఉపాధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీసుబ్బరావుగారూ, ప్రధాన కార్యదర్శి ప్రసాదరావుగారూ, సంయుక్త కార్యదర్శులు ఆంజనేయులు, శ్రీమతి సరోజిని రాఘవన్ గార్లూ మొదలైనవారిందులో ఉన్నారు.

ఏలూరు పురపాలక సంఘ ఉపాధ్యక్షులుగా పోటీలేకుండా రాజనాల గోపాలరావు నాయుడుగారు.

మద్రాసు కొత్త మేయరు వి. ఎ. యస్. వెంకటాచలంగారు.

తేనాంపేటలో (మద్రాసు) అఖిలభారత స్వదేశీ ప్రదర్శనానికి మైసూరు ప్రధాని శ్రీ కె. హనుమంతయ్య ప్రారంభోత్సవం జరిపారు.

చీరాల పురపాలక సంఘానికి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పూటుకూరి సుబ్బారావుగారు.

కోవాని మునిసిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన రాని వెంకటసుబ్బయ్యగారు

మద్రాసు మెడికల్ సర్వీస్ డైరెక్టరు అరుణాచలంగారు ఇటీవల పేకమ్నాలలో ఆస్పత్రిలో నూతనంగా చేలసిన ప్రసూతి వార్డుకు ప్రారంభోత్సవం జరిపారు.

ప్రొద్దుటూరు పురపాలక సంఘ ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడిన ఆం. సంజీవరెడ్డిగారు.

మద్రాసు త్యాగరాయ కళాశాలకు ఇటీవల ముఖ్యమంత్రి రాజగోపాలాచార్యులగారు వెళ్ళినప్పుడు ఆ కళాశాల ఆంధ్రవిద్యార్థి సమితివారు రాయలసీమ క్షామనివారణకు వేయి రూపాయల విరాళ మిచ్చారు.

సినీమా తారలను సౌందర్యమునిచ్చు సబ్బు

LTS 340 X34 TL

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.